


ఇస్లామిక్ నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే పవిత్ర మొహర్రం మాసం త్యాగం, ధర్మం, ప్రేమ, మానవత్వానికి ప్రతీక. అమరుడు ఇమామ్ హుసేన్ త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ మొహర్రం శుభాకాంక్షలు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉంది.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శుక్రవారం 26.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 65 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# ప్రభుత్వ బడులకు ప్రజల పట్టం



**లక్ష దాటిన చేరికలు**

**46 శాతం పాఠశాలలు గరిష్ట సామర్థ్యానికి**

**విద్యా రంగంలో సంస్కరణల ప్రభావం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టిసారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూళ్లనుంచి... ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఏడాది 1,06,000 వేల మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ముఖ్యంగా ప్రాథమికోన్నత పాఠశాలలు 7,620 ఉండగా.. 3,515(46.13%) పాఠశాలల్లో గరిష్ట సామర్థ్యం మేర విద్యార్థుల ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చెందాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణపైనా సమావేశంలో చర్చించారు. అధిక ఫీజుల నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5 నుంచి ఫేజ్-1 కింద 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రి పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్ లో క్లిక్కర్స్ కు ఏఐ ట్యూటర్ ను అనుసంధానించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఐఈఆర్ పీఎస్ రెగ్యులరైజేషన్, హై స్కూల్ ప్లస్ లలో గెస్ట్ లెక్చరర్ల రిక్రూట్ మెంట్ అంశంపైనా సమావేశంలో చర్చించారు.

మిగతా 2లో...

## పకడ్బందీగా ప్రొఫెసర్ల భర్తీ

**యూనివర్సిటీ ఫ్యాకల్టీ భర్తీలపై మంత్రి లోకేష్ ఆదేశం**

**1,523 పోస్టులకు ఇప్పటికే 1.89 లక్షల దరఖాస్తులు**

**డేటా ఆధారిత క్రాస్ వెరిఫికేషన్‌కు సూచన**

**పారదర్శకత, నాణ్యతతో నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

2 లో

# గంగా-కావేరి కలిస్తే... భారత్ అన్‌స్టాపబుల్!

- తుంగభద్ర క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- ఏపీ-కర్ణాటక-తెలంగాణ సీఎంల చారిత్రాత్మక సమావేశం
- రూ.51 కోట్లతో 33గేట్ల పునరుద్ధరణ..
- రైతుల ప్రయోజనాల పరిరక్షణ

**హోసపేట (జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి తుంగభద్ర ప్రాంత రైతుల ప్రయోజనాలపై చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంగా మనమంతా ఒక్కటేనని, రైతుల సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగు నీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యామ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని సీఎం చెప్పారు. 2024 ఆగస్టులో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ నెంబరు గేటు కొట్టుకుపోవటంతో తక్షణం స్పందించి స్టాప్ లాక్ గేట్ అమర్చామని అన్నారు. ప్రాజెక్టు మరమ్మతులో భాగంగా రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 కొత్త గేట్లను ఏపీ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఈ గేట్ల ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం డీకే శివకుమార్,

మిగతా 2లో...



# వ్యసనాలపై ఉక్కుపాదం



- రూ. 9.86 కోట్లతో 16 వ్యసన విముక్తి కేంద్రాల అభివృద్ధి
- వైజాగ్, విజయవాడ, కడపలోని కేంద్రాలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'లుగా గుర్తింపు
- యుద్ధప్రతిపాదికన జిల్లాల వారీగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- గడిచిన 2 నెలల్లో 57 పోస్టుల భర్తీ
- ముగింపు దశకు చేరుకున్న మరో 123 పోస్టుల భర్తీ చర్యలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలోని 16 వ్యసన విముక్తి కేంద్రాలను (డి-అడిక్షన్) రూ.9.86 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కేంద్రాల్లో అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు, బయో-ఫీడ్ బ్యాక్ మెషిన్, ఈసీజీ మెషిన్ వంటి ఇతర సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఉన్న కేంద్రాల్లో మూడింటిని పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'లుగా తీర్చి దిద్దుతామని చెప్పారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం (శుక్రవారం, 26న)సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి సత్యకుమార్ నేడొక ప్రకటన జారీచేశారు.

**యుద్ధ ప్రాతిపదికన పోస్టుల భర్తీ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 25 వ్యసన విముక్తి కేంద్రాలు నడుస్తున్నాయి. మద్యం, గంజాయి, నల్ల మందు, మత్తు ఇంజెక్షన్లు తీసుకోవడం, పీల్చడం, ఇతర వ్యసనాలకు అలవాటుపడిన వారు వాటికి దూరంగా

మిగతా 2లో...

# ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

- ఓటరు జాబితా పరిశీలనలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే అత్యంత శక్తివంతమైన వజ్రాయుధమని, ఓటు హక్కు ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని ఐతానగర్ 1, 2 వార్డుల్లో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని గురువారం ఆయన ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. ఓటరు నమోదు, వివరాల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియలను పరిశీలిస్తూ ప్రజలతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే నాయకులను ఎన్నుకునే

2 లో

# భారత్‌కే ప్రాధాన్యం

- 2030 నాటికి 48 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- 38 లక్షల ఉద్యోగాల సృష్టే లక్ష్యం
- 80 బిలియన్ డాలర్ల ఈ-కామర్స్ ఎగుమతులపై దృష్టి



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** భారత్‌లో 2030 నాటికల్లా మరో 13 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నామని అమెజాన్ సీఈఓ ఆండీ జెస్సీ తాజాగా ప్రకటించారు. ప్రధాని మోదీతో సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. 2026-30 మధ్య కాలంలో భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడికి ప్లాన్ చేశామని అమెరిజాన్ గతేడాదే ప్రకటించిన విషయం తెలిసిందే.

మిగతా 2లో...

# డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం




- హోం మంత్రి వంగలపూడి అనిత

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని విఐటి-ఏపీ విశ్వవిద్యాలయంలో ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, యువత సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి వర్గం బాధ్యతగా కృషి చేయాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు.

మాదకద్రవ్యాల వ్యసనం కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాదని, అది కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే సామాజిక విపత్తుగా మారిందని మంత్రి అన్నారు. యువతలోని ప్రతిభ, ఆరోగ్యం, ఆశయాలను మాదకద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువతను వ్యసనాల బారిన పడకుండా

మిగతా 2లో...

# అసలు సూత్రధారులే లక్ష్యం!



- ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం
- రూ.2 కోట్ల విలువైన 109 ఎర్రచందనం దుంగల స్వాధీనం
- పట్టుబడిన వారితోనే దర్యాప్తు ఆగకూడదన్న పవన్
- స్మగ్లింగ్ మూలాలను పూర్తిగా నిర్మూలించాలని సూచన

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కృషి చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో రూ.2 కోట్ల విలువైన 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

మిగతా 2లో...

# పాస్‌పోర్టు ఫీజుల పెంపు

- 14 ఏళ్ల తర్వాత ఫీజుల పెంపునకు కేంద్రం నిర్ణయం
- జూలై 1 నుంచి కొత్త రుసుములు అమలు
- సాధారణ పాస్‌పోర్టు ఫీజు రూ.1,500 నుంచి రూ.2,500కు పెంపు
- తత్కాల్ సేవలకు రూ.5 వేల వరకు చెల్లింపు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్రం తాజాగా పాస్‌పోర్టు ఫీజులను పెంచింది. కొత్త ఫీజులు వచ్చే నెల 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. కేంద్రం ప్రకటన ప్రకారం, 18 ఏళ్లు పైబడిన వారు కొత్త పాస్‌పోర్టు (36 పేజీలు) లేదా పాస్‌పోర్టు రీఇష్యూ కోసం ఇకపై రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఫీజు రూ.1,500గా ఉండేది. ఇక తత్కాల్ పథకం కింద ఇదే పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకునే వారి ఫీజు రూ.3,500 నుంచి రూ.5 వేలకు పెరిగింది. 60 పేజీల పాస్‌పోర్టు ఫీజు కూడా రూ.2 వేల నుంచి రూ.3,500కు పెరిగింది. తత్కాల్ పథకం కింద ఈ పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకునే వారు ఇకపై రూ.6 వేలు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఫీజు రూ.4 వేలుగా ఉండేది.




పాస్‌పోర్టు పోగొట్టుకున్న సందర్భాల్లో కొత్త పాస్‌పోర్టు (36 పేజీలు) కోసం ఇకపై రూ.5 వేలు చెల్లించాలి. తత్కాల్ స్కీమ్‌లో బుక్ చేసుకుంటే రూ.7,500 చెల్లించాల్సి ఉంటుంది. 60 పేజీల పాస్‌పోర్టు విషయంలో ఈ ఫీజులు వరుసగా రూ.6 వేలు, రూ.8,500 వేలకు పెరిగాయి. 18 ఏళ్ల పిల్లలకు కొత్త పాస్‌పోర్టు (36 పేజీలు) ఫీజు రూ.1,750గా నిర్ణయించింది. తత్కాల్ పథకం కింద ఈ పాస్‌పోర్టు కోసం ఇకపై రూ.4,250 చెల్లించాల్సి ఉంటుంది. మైనర్లు పాస్‌పోర్టు పోగొట్టుకున్న సందర్భాల్లో కొత్త పాస్‌పోర్టు కోసం రూ.4,250, తత్కాల్ స్కీమ్ కింద ఇదే పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకుంటే రూ.6,750 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు విదేశాంగ శాఖ పాస్‌పోర్టు నిబంధనలకు మార్పులు చేసింది. 2012లో చివరిసారిగా కేంద్రం పాస్‌పోర్టు ఫీజులను సవరించింది. సాధారణ విధానంలో దరఖాస్తు చేసుకుంటే 45 రోజుల్లోపు పాస్‌పోర్టు జారీ అవుతుందన్న విషయం తెలిసిందే. తత్కాల్ విధానంలో ఇంతకంటే త్వరగా పాస్‌పోర్టు పొందే అవకాశం ఉంది.

## భారత్‌కే ప్రాధాన్యం



(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీతో సమావేశం వివరాలను ఆండీ జెస్సీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రధానితో సమావేశంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్‌లో అమెజాన్ ప్రణాళికను ప్రధానితో పంచుకున్నానని చెప్పారు. దశాబ్దకాలంగా భారత్‌లోని వివిధ రంగాల వ్యాపారస్తులకు తాము సేవలందిస్తున్నామని అన్నారు. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని అన్నారు. 2030 కల్లా మొత్తం 48 బిలియన్ డాలర్లను భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పారు. ఇందులో ఏఐ, క్లౌడ్ మౌలిక వసతుల రూపకల్పనకు 21 బిలియన్ డాలర్లకు పైగా కేటాయిస్తామని అన్నారు.

2030 కల్లా 3.8 మిలియన్ ఉద్యోగాల సృష్టి, 80 బిలియన్ డాలర్ల ఈకామర్స్ ఎగుమతులు, చిన్న వ్యాపారాలకు, ప్రభుత్వ స్కూళ్లకు ఏఐ ప్రయోజనాలు అందించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ప్రధానితో సమావేశం సందర్భంగా అమెజాన్ గ్లోబల్ వ్యాపార కార్యకలాపాల్లో భారత్‌కు పెరుగుతున్న ప్రాముఖ్యత గురించి వివరించారు. భారత్‌లో డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటుకు, అభివృద్ధికి అమెజాన్ కట్టుబడి ఉందని కూడా అన్నారు.

## అసలు సూత్రధారులే లక్ష్యం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆపరేషన్‌లో రెడ్ శాండర్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నల్లాని నందకుమార్‌తో పాటు మరో ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కేసులో పట్టుబడిన వారితోనే దర్యాప్తు ఆగిపోకూడదని, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

అటవీ సంపద పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీపడేది లేదని స్పష్టం చేసిన ఆయన, ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక చర్యలను మరింత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. స్మగ్లింగ్ ముఠాల కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, వాటి మూలాలను పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎర్రచందనం స్మగ్లింగ్ దాదాపు 70 శాతం వరకు తగ్గినట్లు పవన్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ బడులకు ప్రజల పట్టం

(మొదటి పేజీ తరువాయి)

**త్వరలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన :** అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీతో పాటు విశాఖలో డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ, మంగళగిరిలో స్కిల్ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవన నమూనాలను మంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. వచ్చే నెలలో అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి (ఇన్ ఛార్జి) శ్యామలరావు, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసిన కాలంగా చరిత్రలో నిలిచిపోయిందని బీజేపీ సీనియర్ నాయకుడు జూపూడి రంగరాజు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు అధ్యక్షతన బ్రాడీపేటలోని శ్రీ మేధా కళాశాలలో గురువారం నిర్వహించిన ఎమర్జెన్సీ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎమర్జెన్సీ కాలం గురించి తెలుసుకుని ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు మాట్లాడుతూ, ఎమర్జెన్సీ సమయంలో అనేక మంది జాతీయ నాయకులను అరెస్టు చేయడం దేశ చరిత్రలో మరువలేని ఘటనగా నిలిచిందన్నారు. జాతీయ స్పైసెస్ బోర్డు సభ్యుడు కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, ఆ రోజును "సంవిధాన హత్య దివస్"గా గుర్తించాలని కోరారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ మాట్లాడుతూ, ఎమర్జెన్సీ కాలం భారత చరిత్రలో చీకటి యుగమైతే, ప్రస్తుతం దేశం అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు.

కార్యక్రమంలో ఎమర్జెన్సీ సమయంలో అరెస్టైన షేక్ సాంబశివరావును శ్రీ మేధా విద్యార్థులు, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు స్వరూపరాణి, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, కొక్కెర శ్రీనివాస్, సరోజిని, బెహ్రా గాయత్రి, మల్లాల లక్ష్మణ్, తురక రామారావు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు శ్రీలక్ష్మికి పోస్టింగ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఐఏఎస్ అధికారుల బదిలీల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మికి ఎట్టకేలకు ప్రభుత్వం కీలక పోస్టింగ్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన (జీపీఎం అండ్ ఏఆర్) శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఆమెను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అధికారిక జీవోను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ బాధ్యతలను అదనపు ఇన్‌చార్జిగా నిర్వహిస్తున్న శంషేర్ సింగ్ రావత్ నుంచి వై. శ్రీలక్ష్మికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సాధారణ పరిపాలన శాఖలో కీలక పరిపాలనా బాధ్యతలు ఇకపై ఆమె పర్యవేక్షణలో కొనసాగనున్నాయి.

వై. శ్రీలక్ష్మి సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ ఐఏఎస్ అధికారిణిగా గుర్తింపు పొందారు. ఆమెకు కీలక శాఖల్లో పనిచేసిన అనుభవం ఉంది. తాజాగా ప్రభుత్వం ఆమెకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఏూవీడూ=) శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బాధ్యతలను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని జీవోలో పేర్కొంది.

# పకడ్బందీగా ప్రొఫెసర్ల భర్తీ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్ మెంట్ ను మరింత పారదర్శకత, నాణ్యత, స్థిరత్వంతో అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఉన్నత విద్య, స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... వివిధ యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టులకు ప్రకటించిన ఫ్యాకల్టీ రిక్రూట్ నోటిఫికేషన్ విడుదల తర్వాత వచ్చిన దరఖాస్తులపై అధికారులను వాకబు చేశారు. అధికారులు సమాధానమిస్తూ ఇప్పటివరకు 1,89,316 అప్లికేషన్లు వచ్చాయని చెప్పారు. ప్రతిదరఖాస్తును డేటా డ్రివెన్ క్రాస్ వెరిఫికేషన్ చేయాల్సిందిగా మంత్రి సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లకు రాతపరీక్షకు సంబంధించి ఇప్పటికే సిలబస్ ఇచ్చామని చెప్పారు. యూనివర్సిటీ యూనిట్ గా రిక్రూట్ మెంట్ చేపడుతున్నందున... సెలక్షన్ కమిటీలకు ఎంపిక ప్రక్రియపై స్పష్టమైన గైడ్ లైన్స్ ఇవ్వాలి, వీలైనంత త్వరగా యూనివర్సిటీ అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేయాలని అన్నారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటుకు సంబంధించి విధివిధానాల రూపకల్పనపై మంత్రి సమీక్షిస్తూ ఇండస్ట్రీ లింకేజి, సెక్టార్ టై అప్ నిబంధన ఖచ్చితంగా ఉండాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని స్కిల్ యూనివర్సిటీల స్థాపనకు దేశంలోనే ఒక నమూనాగా ఈ చట్టం ఉండాలని అధికారులకు సూచించారు.

**వచ్చే నెలలో నైపుణ్యం పోర్టల్ ఆవిష్కరణ :** స్కిల్ డెవలప్ మెంట్ పై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా తయారుచేసిన నైపుణ్యం పోర్టల్ ను జులైలో ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందులో నమోదైన ప్రతి వ్యక్తికి ఆన్ లైన్ స్కిల్ కార్డు జారీచేస్తామని చెప్పారు. పీఎం సేతు పథకం కింద రాష్ట్రానికి 5 క్లస్టర్లు మంజూరయ్యాయి. ఇందులో స్టీల్, షిప్ బిల్డింగ్, పెట్రో కెమికల్ క్లస్టర్ ఏర్పాటుకు అర్సెలర్ మిట్టల్ సంస్థ ముందుకు వచ్చింది. రెన్యువబుల్ ఎనర్జీ, ఫార్మా, ఆక్వా, శ్రీసిటీ మొదలగు క్లస్టర్ల లో కూడా పిఎం సేతు పథకం కింద ఐటిఐ లను బలోపేతం చెయ్యాలని మంత్రి సూచించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఐటీఐలలో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అన్నారు. ఇటీవల నాక్ ఆధ్వర్యాన చేపట్టిన సెమినార్ లో 92 నిర్మాణ సంస్థలు భాగస్వామ్యం వహించాయి, సెయింట్ గోబెన్స్, అల్ట్రాటెక్ వంటి ప్రఖ్యాత సంస్థలు 5 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు.

**ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలు :** ఓంక్యాప్ ఆధ్వర్యాన వచ్చే నెలలో 146మందికి విదేశీ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు అధికారుల చెప్పారు. ఇందులో 84మంది నర్సులు, 16మంది బ్లూకాలర్ అభ్యర్థులు ఉన్నట్లు తెలిపారు. జపాన్ లో హెల్త్ కేర్ వర్కర్లకు డిమాండ్ ఉన్నందున... ఆ కోర్సులు చేసిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించడంపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ సూచించారు. క్వాంటమ్ ఏఐ స్కిల్లింగ్ ప్రణాళిక అమలు పురోగతిపై సమీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా ఇప్పటివరకు 1,30,422 మందికి ఉద్యోగాలు కల్పించామని అధికారులు తెలిపారు. ప్రతి క్వార్టర్ కు ఒకసారి నియోజకవర్గ కేంద్రాల్లో జాబ్ మేళాల నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ద్వారా రాష్ట్రస్థాయిలో స్టేట్ ఎంప్లాయ్ మెంట్ ఆపరేటింగ్ సిస్టమ్ (ూజుూ) ఏర్పాటుచేసి సెంట్రల్ కమాండ్ కంట్రోల్ ద్వారా మానిటర్ చేస్తున్నామని అన్నారు. దీనికి అనుసంధానంగా డిస్ట్రిక్ట్ లెవల్ ప్లేస్ మెంట్ టీమ్ లను ఏర్పాటుచేసి ప్లేస్ మెంట్ ఆఫీసర్లను నియమించనున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలో జిల్లా స్థాయి నైపుణ్య అధికారుల సమావేశం నాటికి కేపిఐ డ్యాష్ బోర్డు ను అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్యశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్త, స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ఎండీ గణేష్ కుమార్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)



కాపాడేందుకు ప్రభుత్వం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

1980ల కాలం నుంచి ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల సమస్య వేగంగా విస్తరించి అనేక దేశాలకు సవాలుగా మారిందని మంత్రి గుర్తు చేశారు. సంప్రదాయ, అసంప్రదాయ నేర ముఠాలు యువతను లక్ష్యంగా చేసుకుని వారి జీవితాలను దెబ్బతీయడమే కాకుండా దేశ భద్రత, ఆర్థికాభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రభుత్వం రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అత్యంత కీలక విజయాల్లో ఒకటిగా "జీరో గంజాయి సాగు" లక్ష్యాన్ని మంత్రి ప్రస్తావించారు. గత మూడు నుంచి నాలుగు దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతాలు, ఆంధ్ర--ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో సుమారు 25 వేల ఎకరాల్లో సాగవుతున్న అక్రమ గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ విజయానికి ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖతో పాటు ఈగల్ బృందాలు నిరంతరం చేసిన కృషి, నిబద్ధత కారణమని ప్రశంసించారు. అక్రమ గంజాయి సాగు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల నిర్మూలనలో పోలీసుల పాత్ర విశేషమన్నారు.

ఈ సందర్భంగా ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో జీరో గంజాయి సాగు సాధన నిరంతర అమలు చర్యలు, నిఘా ఆధారిత ఆపరేషన్లు, ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమైందన్నారు. తమ లక్ష్యం కేవలం చట్ట అమలుకే పరిమితం కాదని, యువత జీవితాలను రక్షించడం, సమాజంలో అవగాహన పెంపొందించడం, భవిష్యత్ తరాలను మాదకద్రవ్యాల ముప్పు నుంచి కాపాడడమని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని చెప్పారు.

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై పోరాటంలో విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అవగాహన, అప్రమత్తతే యువత భవిష్యత్తును రక్షించే అత్యంత శక్తివంతమైన ఆయుధాలని పేర్కొన్నారు. అనంతరం ఈగల్ సెల్ ఎస్పీ నాగేశ్ బాబు పాల్గొన్న వారితో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈగల్ సెల్ ఎస్పీ శస్వరూపారాణి, విఐటి-ఏపీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర, డిప్యూటీ డైరెక్టర్ (స్టూడెంట్ వెల్ఫేర్) డాక్టర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గంగా-కావేరి కలిస్తే... భారత్ అన్‌స్టాపబుల్!

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగభద్ర డ్యామ్ లోని సీఎం చంద్రబాబు 19వ నెంబరు గేటు, కర్ణాటక ముఖ్యమంత్రి 18వ గేటును, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ 17వ గేటును, అలాగే 20 గేటును తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశమయ్యారు. మూడు రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించారు.

**దేశ భవిష్యత్‌కు నదుల అనుసంధానం అవసరం :** 2024లో 19వ గేట్ కొట్టుకుపోయినప్పుడు స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామని, ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని వెల్లడించారు. 'తుంగభద్ర నది చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తుచేశారు. విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపీ విరూపాక్ష ఆలయం, మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నదీ తీరానే వెలిశాయని సీఎం పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. కెన్--బేత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారతదేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలవుతోందని, అదే తరహాలో గోదావరి--కావేరి అనుసంధానం జరిగితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరతాయని సీఎం చంద్రబాబు అన్నారు. 1983లో ప్రధానితో పాటు నలుగురు ముఖ్యమంత్రులు కలిసి తమిళనాడుకు 5 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిర్ణయించారని, ఉమ్మడి ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 టీఎంసీల తాగు నీటిని అందించామని గుర్తు చేశారు. గంగా- కావేరీ నదుల అనుసంధానం జరిగితే భారత్ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**నీటి వనరుల్ని పొదుపుగా వినియోగించాలి :** ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలకు నీటి ప్రవాహాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా రాష్ట్రాలు అంతర్గతంగా నదుల అనుసంధానం చేపట్టి, ఆ తర్వాత రాష్ట్రాల మధ్య అనుసంధానానికి అడుగులు వేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే అన్ని ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య జరిగిన ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. అంతా కలిసి రైతుల ప్రయోజనాలను కాపాడుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టులను పరిరక్షించుకుంటే దేశాభివృద్ధికి అవి కీలకం అవుతాయని అన్నారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా మూడు రాష్ట్రాల స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ఎర్రన్న ఆశయాలతో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు ఆశయాలకు అనుగుణంగా గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్రలో గురువారం విస్తృతంగా పర్యటించిన ఆయన, సుమారు రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి, గ్రామీణ ప్రజల సమస్యలను తెలుసుకుని అభివృద్ధికి కృషి చేయడంలో ఎర్రన్నాయుడు చూపిన మార్గమే తమకు స్ఫూర్తి అని అన్నారు.

అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, మెగా డీఎస్సీపై వైసీపీ అధ్యక్షుడు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. డీఎస్సీ నియామక ప్రక్రియను మంత్రి నారా లోకేష్ సమర్థవంతంగా నిర్వహించి కేవలం మూడు నెలల్లో పూర్తి చేయడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించకుండా విద్వేష రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శిస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పన రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందన్నారు.

వంశధార ప్రాజెక్టు కాలువల ఆధునికీకరణకు ఇప్పటికే రూ.10 కోట్లు మంజూరు చేశామని, నేరేడు బ్యారేజీ నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పల్లెల్లో రవాణా, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బోరుభద్రలో ప్రధాన రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలతో పాటు రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి గ్రామాన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం



(మొదటి పేజీ తరువాయి)

అవకాశాన్ని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతతో పాటు కొత్తగా అర్హత సాధించిన వారంతా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కుటుంబాల్లో మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉంటే వాటిని తొలగించేందుకు సహకరించాలని, కొత్తగా ఓటు హక్కు పొందదలచిన వారు వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఓటరు జాబితా పకడ్బందీగా ఉండడం ఎన్నికల పారదర్శకతకు ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో బీఎల్వోలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యసనాలపై ఉక్కుపాదం



(మొదటి పేజీ తరువాయి)

ఉండేందుకు ముందుకువస్తే ఈ కేంద్రాల్లోని వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అర్హత కలిగిన వారు వ్యసనపరులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఈ కేంద్రాల్లోని అవసరాలకు 346 పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా 2024 నాటికి 200కి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలైంది. ఇప్పటివరకు 57 పోస్టుల్ని భర్తీచేయగా ఇందులో వైద్యులు, కౌన్సెలర్లు, నర్సులు, వార్డు బాయ్ లు, యోగా థెరపిస్ట్, ఇతర పోస్టులు ఉన్నాయి. మరో 123 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ జరిగి, భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. సాధ్యమైనంత త్వరగా ఈ నియామకాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇవి కాకుండా మరో 52 పోస్టుల భర్తీకి సంబంధిన ఫైళ్లు సదరు జిల్లాల కలెక్టర్ల పరిశీలనలో ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్లు జారీ చేయాలని సదరు జిల్లాల కలెక్టర్లకు తెలియచేశామని మంత్రి తెలిపారు. ప్రతి కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ పోస్ట్ తో కలిపి 14 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.

**రూ.9.89 కోట్లతో నిర్మాణాలు, పరికరాలు, ఇతర సౌకర్యాల కల్పన :** కర్నూలు, తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, నంద్యాల, తూర్పుగోదావరి, ప్రకాశం, అనకాపల్లి, పశ్చిమ గోదావరి, పల్నాడు, చిత్తూరు, శ్రీ సత్యసాయి, బాపట్ల, విశాఖ, ఎన్టీఆర్, కడపలోని వ్యసన విముక్తి కేంద్రాలను వ్యసనపరులకు అన్ని రకాల చికిత్స, కౌన్సెలింగ్ ఇచ్చేందుకు వీలుగా రూ. 9.86 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. ఇందులో రూ. 8 కోట్లను నిర్మాణాలు, ఫర్నిచర్, ఇతర అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు. మిగిలిన నిధులతో బయో ఫీడ్ బ్యాక్ మెషిన్, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బయోఫీడ్ బ్యాక్ మెషిన్ ఖరీదు రూ. 2.50 లక్షలు. దీనిని వ్యసనపరుల్లో ఉండే మానసిక ఒత్తిడి, కుంగుబాటు తగ్గించేందుకు వినియోగిస్తారని తెలిపారు. ఈ నిధులు ఎక్సైజ్ శాఖలో ఉన్న 'సెస్' ఫండ్ నుంచి వస్తాయని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, కడపలోని కేంద్రాలను 'సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ'లుగా గుర్తించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ఈ కేంద్రాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా గుర్తిస్తే అక్కడ మరిన్ని సదుపాయాలు సమకూరతాయన్నారు. ఇతర కేంద్రాల నుంచి ఉన్నత చికిత్స నిమిత్తం బాధితులను విజయవాడ, విశాఖ కడప కేంద్రాలకు పంపుతారు.

**వ్యసనపరుల్లో మార్పు!! :** కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం పెట్టింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఓపీ ద్వారా 44,860 మంది ఉచితంగా సేవలు పొందారని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. అలాగే 3,255 మంది ఇన్

పేషెంట్లుగా చేరారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మే వరకు ఓపీ ద్వారా 12,161, ఐపీ ద్వారా 1,018 మంది సేవలు పొందారని తెలిపారు. వీరిలో గంజాయి అలవాటు నుంచి బయటపడేందుకు చికిత్స కోసం వచ్చిన వారు 253 మంది ఉన్నారని తెలిపారు. 2025-26లో ఓపీ ద్వారా కర్నూలు జిల్లాలో అత్యధికంగా 5,222 మంది చికిత్స పొందారు. తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ ఆసుపత్రుల్లోని కేంద్రాల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 4వేల నుంచి 3వేల మధ్య చికిత్స పొందారు.

## ఏపీ ఉద్యోగుల స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణకు గడువు పొడిగింపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగాల స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియకు ప్రభుత్వం మరింత సమయం కల్పించింది. పోస్టుల ఫ్రీజింగ్, కేడర్ మార్పులపై అమలులో ఉన్న పరిమితులను జూలై 5, 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి ఈ గడువు జూన్ 25తో ముగియాల్సి ఉండగా, స్థానిక కేడర్ల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసేందుకు శాఖలకు అదనపు సమయం అవసరమని భావించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్త పోస్టుల సృష్టి, పోస్టుల అప్‌గ్రేడేషన్, పునర్విభజన వంటి ప్రక్రియలను చేపట్టేందుకు అవకాశం కల్పించింది. అలాగే శాఖల వారీగా డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (ఐ-రాజ) సమావేశాలను త్వరితగతిన నిర్వహించి ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఇప్పటివరకు ప్రమోషన్లు ఇవ్వని విభాగాల్లో అర్హులైన ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం సూచించింది. నాన్-సెలెక్షన్ పోస్టుల్లో అర్హత సాధించిన ఉద్యోగులకు కూడా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

అవసరమైన చోట బదిలీలు, డిప్యుటేషన్‌లు, అపాయింట్‌మెంట్ ట్రాన్స్‌ఫర్‌లకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం, వాటికి అవసరమైన చోట ఆర్థిక శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేసింది. అన్ని శాఖల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు ఈ ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సర్వీసెస్ అండ్ హెచ్‌ఆర్‌ఎం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ పేరుతో సర్క్యులర్ జారీ అయింది. స్థానిక కేడర్ల ఏర్పాటు ప్రక్రియను సజావుగా పూర్తి చేయడానికే ప్రభుత్వం ఈ చర్యలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

## వెనిజులాలో విలయం



**కారకాస్:** సెలవు రోజు ప్రశాంతంగా గడుపుతున్న వెనిజులా ప్రజలపై ప్రకృతి ఒక్కసారిగా విరుచుకుపడింది. బుధవారం రాత్రి సెకన్ల వ్యవధిలో సంభవించిన 7.1, 7.5 తీవ్రతల రెండు భారీ భూకంపాలు దేశాన్ని అతలాకుతలం చేశాయి. రాజధాని కారకాస్‌తో పాటు ఉత్తర తీర ప్రాంతాల్లో అనేక భవనాలు కుప్పకూలగా, వేలాది మంది శిథిలాల కిందే చిక్కుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం రాత్రి వరకు 188 మృతదేహాలను వెలికితీయగా, 970 మందికిపైగా గాయపడినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగజ్ వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

అమెరికా జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం, కారకాస్‌కు పశ్చిమాన మొరోన్ సమీపంలో తొలుత 7.1 తీవ్రతతో భూకంపం సంభవించగా, కొన్ని సెకన్ల వ్యవధిలోనే అదే ప్రాంతంలో 7.5 తీవ్రతతో మరో భారీ ప్రకంపన నమోదైంది. భూగర్భంలో కేవలం 10 నుంచి 13 కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రాలు ఉండటంతో విధ్వంసం తీవ్రంగా మారింది.

రాజధాని కారకాస్‌తో పాటు లా గుయారా, మకుటో, కటియా లా మార్ ప్రాంతాలు అత్యంత తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమవగా, రహదారులు దెబ్బతిన్నాయి. సిమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. పాఠశాలలకు వారం రోజుల సెలవులు ప్రకటించడంతో పాటు రైలు సర్వీసులు, అత్యవసరం కాని ప్రభుత్వ కార్యకలాపాలను నిలిపివేశారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నాయి. దెబ్బతిన్న ప్రాంతాల్లో గ్యాస్ సరఫరాను నిలిపివేసి భద్రతా దళాలను మోహరించారు. లా గుయారా రాష్ట్రాన్ని విపత్తు ప్రాంతంగా ప్రకటించారు.

భూకంపం ప్రభావం సమీప దేశాలైన కొలంబియాతో పాటు కరీబియన్ తీర ప్రాంతాల్లోనూ కనిపించింది. అయితే సునామీ ముప్పు లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ విపత్తులో పది వేల నుంచి లక్ష వరకు ప్రాణనష్టం సంభవించే అవకాశముందని అమెరికా జియోలాజికల్ సర్వే అంచనా వేయగా, పలువురు భూకంప నిపుణులు కూడా భారీ మృతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భూకంప బాధితులకు అండగా భారత్ సహా అనేక దేశాలు ముందుకొచ్చాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెనిజులా ప్రజలకు సంఘీభావం ప్రకటిస్తూ, అవసరమైన అన్ని విధాలా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అమెరికా, మెక్సికో, పనామా, డొమినికన్ రిపబ్లిక్, ఎల్ సాల్వడార్, ఖతార్ దేశాల నుంచి సహాయక బృందాలు వెనిజులాకు చేరుకుంటుండగా, చైనా, బ్రెజిల్, కరేబియన్ దేశాలు మానవతా సహాయాన్ని పంపిస్తున్నాయి.

## త్యాగాలకు ప్రతీక మొహరం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విడుదల చేసిన సందేశంలో సత్యం, విశ్వాసం కోసం తన ప్రాణాలను అర్పించిన పవిత్ర ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ అమరత్వాన్ని మొహరం స్మరింపజేస్తుందని గవర్నర్ తెలిపారు. మంచితనం, త్యాగం, ధర్మబద్ధతకు ప్రతీకగా నిలిచిన ఇమామ్ హుస్సేన్ జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మొహరం నిజమైన అర్థం మంచితనం, త్యాగాన్ని స్మరించుకోవడమేనని, ఇది ఆత్మపరిశీలన, స్మరణ, ఆధ్యాత్మిక భక్తికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.

ముస్లిం సోదరులు పాటించే మొహరం.. త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీక అని ఆయన తెలిపారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహరం అని గుర్తు చేశారు. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సామరస్యానికి, సమైక్యతకు అద్దం పడతాయని తన సందేశంలో పేర్కొన్నారు.


# నవ్యాంధ్రలో 'క్రియేటివ్ ఎకానమీ'కి శ్రీకారం

- జూలైలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్
- మంత్రి కందుల దుర్గేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర రంగానికి సరికొత్త గ్లామర్‌తో పాటు గ్లోబల్ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ 'క్రియేటివ్ ఎకానమీ'కి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర యువతలోని సృజనాత్మక ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు ఫిల్మ్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత కల్పించే లక్ష్యంతో జూలై నెలలో ప్రత్యేక 'క్రియేటివ్ ఎకానమీ' వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సచివాలయంలో 'జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్' ఫౌండర్ దివ్య కొనకళ్ల, కో-ఫౌండర్ శశికుమార్ పెయ్యాల మంత్రిని కలిసి ప్రతిపాదనలు సమర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, ఔత్సాహిక చిత్ర నిర్మాతలు, కళాకారులు, రచయితలు, సాంకేతిక నిపుణులు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లకు సినిమా నిర్మాణంలో ఉపయోగించే ఆధునిక సాంకేతికతలను పరిచయం చేయడమే వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశమన్నారు. కథాభివృద్ధి, స్క్రీన్‌ప్లే రచన, ఏఐ ఆధారిత చిత్ర నిర్మాణం, పోస్ట్ ప్రొడక్షన్ వంటి అంశాలతో పాటు సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్‌పై నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనేవారికి ప్రాక్టికల్ అనుభవం కల్పించి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ యువతలో అపారమైన సృజనాత్మకత ఉందని, వారికి సరైన వేదిక, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తే టాలీవుడ్‌లో కొత్త సంచలనాలు సృష్టించగలరని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా స్థానిక ప్రతిభకు పెద్దపీట వేసి రాష్ట్రాన్ని సినిమా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. జాడెక్స్ ఫౌండర్ దివ్య కొనకళ్ల మాట్లాడుతూ, ఈ వర్క్‌షాప్‌ను కేవలం సిద్ధాంత బోధనకే పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరికీ ప్రత్యక్ష అనుభూతి కలిగించేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నామని తెలిపారు.



**ఏపీలో చిత్ర పరిశ్రమకు పెద్దపీట: మంత్రి కందుల దుర్గేష్**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రజా రాజధాని అమరావతిలో ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'ఎన్‌బీకే 112' చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు. వెంకటాయపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రోక్త పూజల అనంతరం చిత్ర బృందానికి స్క్రిప్ట్‌ను అందజేసి, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించిందన్నారు. స్టూడియోలు, రికార్డింగ్, రీ-రికార్డింగ్, డబ్బింగ్ థియేటర్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నటుడు బాలకృష్ణల ప్రోత్సాహంతో ఇటీవలే ఎఫ్‌డీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ప్రజా రాజధాని అమరావతిలో భారీ చిత్ర నిర్మాణం ప్రారంభం కావడం శుభపరిణామమని పేర్కొన్న మంత్రి, ఈ చిత్రంలోని అధిక భాగం షూటింగ్ ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్నట్లు వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ స్థిరపడేందుకు బలమైన పునాది ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. చెరుకూరి సుధాకర్, మిక్కిలినేని సుధాకర్ నిర్మాణ సారథ్యంలో, కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు.

గతంలో ఘన చరిత్ర కలిగిన విజయవాడ కేంద్రంగా తెలుగు చిత్ర పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నవ్యాంధ్రలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, సినిమాటోగ్రఫీ మంత్రిగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తాం

- అమరావతిలో నందమూరి బాలకృష్ణ 112వ సినిమా ప్రారంభోత్సవ వేడుక
- ముఖ్య అతిథిగా హాజరై క్లాప్ కొట్టిన మంత్రి నారా లోకేష్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రజా రాజధాని అమరావతిలో తొలిసారిగా భారీ సినిమా ప్రారంభోత్సవం జరిగింది. వెలగపూడిలోని బిట్స్ పిలానీ గ్రౌండ్ లో జరిగిన నటసింహం నందమూరి బాలకృష్ణ 112 సినిమా ప్రారంభోత్సవ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. బాలకృష్ణ కుమార్తె తేజస్విని కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సినిమా ప్రారంభోత్సవానికి ఎప్పుడూ వెళ్లలేదు. అద్భుత అవకాశం ఇచ్చిన ముద్దుల మావయ్య జై బాలయ్యకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. బాలయ్య బాబు నాయకత్వంలో సినీ పరిశ్రమను ప్రజా రాజధాని అమరావతిలో పెద్దఎత్తున ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. సినిమాతో పాటు క్రియేటర్ ఎకానమీని కూడా పెద్దఎత్తున ప్రోత్సహించాలనేది సీఎం చంద్రబాబు గారి ఆలోచన. ఇందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేయాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం పనిచేస్తోంది. అమరావతిలో సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఇది పవిత్ర భూమి. భవిష్యత్ లో మరిన్ని సినిమాలు ఇక్కడి నుంచే ప్రారంభించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, సినీ దర్శకులు కొరటాల శివ, సినీ నిర్మాత చెరుకూరి సుధాకర్, ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ఎంఎస్ రాజుతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో రూ.36.21 కోట్ల తాగునీటి ప్రాజెక్టుకు భూమిపూజ



**ధర్మవరం (జర్నలిస్ట్ ఫైల్) :** ధర్మవరం పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అమృత్ 2.0 పథకం కింద రూ.36.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు వై. సత్యకుమార్ యాదవ్ గురువారం భూమిపూజ చేశారు. పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టిందన్నారు. అమృత్ 2.0 పథకం కింద ధర్మవరం మున్సిపాలిటీని మూడు జోన్లుగా విభజించి ఆధునిక తాగునీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి రోజుకు 135 లీటర్ల సురక్షిత తాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళికను అమలు చేస్తున్నామని చెప్పారు.

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు పట్టణాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ధర్మవరం ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## శాఖల వారీగా సమీక్ష

**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** కాకుమాను మండల ప్రత్యేకాధికారి వందనం గురువారం మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు భవిష్యత్ కార్యాచరణ గూర్చి చర్చించారు. ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ మండలాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్ళాలన్నారు. అనంతరం స్థానిక ప్రాధమిక వైద్యశాలను అధికారులు తనిఖీ చేశారు.

ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ తమలపాకుల ఉషారాణి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ రమేష్ బాబు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు వెంకాయమ్మ, ప్రేమలత, వెటర్నరీ వైద్యులు శేఖర్, పి ఆర్ ఎ ఈ రవీంద్ర రెడ్డి, సీసీ శ్రీనివాసరావు, ఎంపీఈ ఓ శివ ప్రసాద్ లు హాజరయ్యారు.



# విజయవాడ విజయం.. ప్రశాంత్ అబ్బాస్ మెరుపు ఇన్నింగ్స్

- బౌలింగ్లో అదరగొట్టిన ప్రణవ్ రెడ్డి
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ప్రశాంత్



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీఎల్ 2026 సీజన్ 5 లో భాగంగా మంగళగిరి వేదికగా రెండవ రోజు తొలి మ్యాచ్లో విజయవాడ సన్ షైనర్స్ మరియు రాయల్ షాప్ రాయలసీమ జట్ల మధ్య మ్యాచ్ జరగగా మొదటగా టాస్ గెలిచిన రాయలసీమ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది

మొదటగా బ్యాటింగ్కు దిగిన విజయవాడ సన్ షైనర్స్ జట్టు ఓపెనర్స్ పర్వాలేదనిపించారు మరియు ఆ జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాటర్స్ అయిన ప్రశాంత్ మరియు అబ్బాస్ ప్రత్యర్థి బౌలర్ల పై బౌండరీల వర్షం కురిపించారు ఇద్దరు దాటిగా ఆడుతూ టీం స్కోర్ ను ముందుకు నడిపించారు డిబి ప్రశాంత్ 33 బంతుల్లో 60 పరుగులు 5 ఫోర్లు 2 సిక్సర్లు మరియు షేక్ జహీర్ అబ్బాస్ 20 బంతుల్లో 53పరుగులు 1ఫోర్ మరియు 7సిక్సర్స్ తో 20 ఓవర్లు ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది రాయలసీమ బౌలర్లలో సాకేత్ రామ్ 2 వికెట్లు పడగొట్టాడు

అనంతరం బ్యాటింగ్ దిగిన రాయలసీమ జట్టు ఆదిలోనే ఎదురు దెబ్బలు తగిలాయి టీ మొత్తానికి ఇద్దరు బ్యాటర్ల మినహాయించి ఎవరు పెద్దగా రాణించలేదు తేజ రెడ్డి 28 బంతుల్లో 44 పరుగులు 3ఫోర్స్ 3 సిక్సర్స్ మరియు వంశీకృష్ణ 23 బంతుల్లో 37 పరుగులు 5 ఫోర్లు 2 సిక్సర్లు తో పర్వాలేదనిపించారు దీంతో 20 ఓవర్ల లో 9 వికెట్ల నష్టానికి 189 పరుగులు మాత్రమే చేశారు దీనితో 19 పరుగులతో విజయవాడ సన్ షైనర్స్ జట్టు విజయం సాధించింది విజయవాడ బౌలర్లలో ప్రణవ్ రెడ్డి 4 వికెట్స్ పడగొట్టాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా డి బి ప్రశాంత్ ఎంపికయ్యడు.

## అయోధ్య విరాళాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్



**లక్నో:** అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదైంది. శ్రీరామ జన్మభూమి ట్రస్టు సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిపై నిధుల దుర్వినియోగం, మోసం, నేరపూరిత కుట్ర, విశ్వాస ఉల్లంఘన తదితర ఆరోపణలతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద రామజన్మభూమి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

ఈ వ్యవహారంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను నియమించినప్పటికీ, ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే సిట్‌ను ఏర్పాటు చేశారంటూ ప్రతిపక్షాలు, కొందరు హిందూ సంస్థల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాజాగా కేసు నమోదు కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విహెచ్‌పీ నాయకుడు అలోక్‌కుమార్ కోరారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు నిరాధార ఆరోపణలు చేయవద్దని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సూచించారు.

రామమందిర విరాళాల వ్యవహారంపై నిర్దిష్ట కాలపరిమితిలో నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని, కేసు నమోదు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ జోయ్మాల్యా బాగ్చి ధర్మాసనం ఎదుట దీనిపై అత్యవసర విచారణ కోరగా, ఈ నెల 29న ప్రస్తావించాలని సూచించింది. ట్రస్టు వ్యవహారాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలపై సీబీఐ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని పిటిషనర్లు కోరారు.

ఈ వ్యవహారంపై ఏర్పాటు చేసిన సిట్ కంటితుడుపు చర్య మాత్రమేనని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. సత్యాన్ని వెలికితీయడం కంటే ప్రభావశీలులను కాపాడడమే దీని ఉద్దేశమని ఆరోపించారు. రామమందిరానికి వచ్చిన నగదు, విలువైన వస్తువులు గల్లంతయ్యాయని పేర్కొంటూ ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.

గురువారం అయోధ్య పర్యటనకు వెళ్లిన కేజ్రీవాల్, రామమందిరం, హనుమాన్‌గఢిని సందర్శించనున్నట్లు తెలిపారు. ఇదే రోజు ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్‌సింగ్ సిట్ ఎదుట హాజరై తమ వద్ద ఉన్న వివరాలను సమర్పించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## ప్రతి విద్యార్థి ఆంగ్లంలో పట్టు సాధించాలి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటించారు. లేపాక్షి మండలం కుర్లపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు. హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ బడిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కొత్త భవనాన్ని భువనేశ్వరి తన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. పిల్లల ప్రతిభను మెచ్చుకున్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషలో మాట్లాడే నైపుణ్యం పెంచుకోవాలని ఆమె సూచించారు. పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

శిథిలావస్థ నుంచి సరికొత్త రూపు : కుర్లపల్లి ప్రభుత్వ పాఠశాల భవనం గతంలో శిథిలావస్థకు చేరుకుంది. విద్యార్థులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితిని గమనించిన హెరిటేజ్ సంస్థ ముందుకొచ్చింది. తమ సంస్థ 'సీఎస్ఆర్' నిధుల నుంచి అక్షరాలా రూ. 24 లక్షలు కేటాయించింది. ఆ నిధులతో పాఠశాల భవనాన్ని పూర్తిగా పునరుద్ధరించారు. ఇప్పుడు ఆ బడి సరికొత్త రూపు సంతరించుకుంది. అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో దర్శనమిస్తోంది.

ఉత్సాహంగా ప్రారంభోత్సవం : ఆధునికీకరించిన పాఠశాలను నారా భువనేశ్వరి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పల్లెటూరి బడికి కొత్త కళ రావడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థ చేసిన సాయాన్ని గ్రామస్థులు కొనియాడారు. అనంతరం భువనేశ్వరి తరగతి గదులను స్వయంగా పరిశీలించారు. బడిలో కల్పించిన మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి : పాఠశాల ప్రారంభోత్సవం తర్వాత భువనేశ్వరి విద్యార్థులతో సమావేశమయ్యారు. వారితో ఎంతో సరదాగా గడిపారు. చిన్న పిల్లలతో కలిసిపోయి ఆత్మీయంగా మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. ఆంగ్లంలో మంచి నైపుణ్యం సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు వస్తాయని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# దళిత డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి..?

- ప్రజలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలి: డా. రాజయ్య
- దళితులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శ
- బస్ యాత్రలకు ముందు హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- కడియం శ్రీహరి అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్
- హామీలు నెరవేర్చకుండా జనగామ జిల్లాలో అడుగుపెడితే అడ్డుకుంటామని హెచ్చరిక



**జనగామ, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. దళిత డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను అమలు చేయకుండా బస్ యాత్రల పేరుతో ప్రజలను మరోసారి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బుధవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన దళిత డిక్లరేషన్లోని 12 హామీల్లో ఒక్క హామీ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బంధు పథకం ద్వారా 40 వేల మంది దళిత కుటుంబాలకు లబ్ధి చేకూర్చామని, రెండో విడతలో మరో రెండు లక్షల మంది లబ్ధిదారులకు అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు పేరును మార్చి అంబేద్కర్ అభయ హస్తంగా ప్రకటించడం తప్ప దళితులకు ఎలాంటి మేలు చేయలేదని ఆరోపించారు.

దళితుల సంక్షేమంపై మాట్లాడే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, లక్ష్మణ్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దళిత డిక్లరేషన్ అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇందిరమ్మ ఇళ్ల కింద రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఒక్క దళిత కుటుంబానికి కూడా ఆ నిధులు అందలేదన్నారు. అలాగే నిరుద్యోగ భృతి, ఎస్సీ కార్పొరేషన్‌కు సంవత్సరానికి రూ.750 కోట్లు, గిరిజన కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన హామీలు కూడా అమలు కాలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గాంధీభవన్ నుంచి బస్ యాత్ర చేపట్టేందుకు కాంగ్రెస్ నాయకులకు ఏ నైతిక హక్కు ఉందని ప్రశ్నించారు. ముందుగా హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేసి, ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతే బస్ యాత్ర చేపట్టాలని డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి కడియం శ్రీహరిపై కూడా రాజయ్య విమర్శలు గుప్పించారు. దళితులకు ఆయన చేసిన మేలు ఏమిటో ప్రజలకు వివరించాలని, గత రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గ అభివృద్ధి పేరుతో ప్రకటించిన రూ.1,400 కోట్ల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. ఆ అభివృద్ధి ఫ్లెక్సీలకే పరిమితమైందని ఆరోపించారు. తాను ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో ప్రత్యేక పథకాల ద్వారా దళితులకు 650 యూనిట్లు మంజూరు చేయించానని పేర్కొన్న రాజయ్య, కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన తర్వాతే జనగామ జిల్లాలో అడుగుపెట్టాలని అన్నారు. లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ బస్ యాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# మహిళా సాధికారతకు కొత్త వేదికగా 'వెటా ఇండియా'

- అమెరికా నుంచి భారత్‌కు విస్తరించిన ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ సేవలు
- హైదరాబాద్‌లో అట్టహాసంగా వెటా ఇండియా ప్రారంభోత్సవం.. మంత్రులు, ప్రముఖులు, మహిళా నాయకుల సందడి
- మహిళల నాయకత్వ వికాసం, ఆర్థిక స్వావలంబన, ఉపాధి, వ్యాపార అవకాశాలే వెటా ప్రధాన లక్ష్యాలు






**జనగామ, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** మహిళల సాధికారత, నాయకత్వ వికాసం, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యానికి మరింత బలం చేకూర్చే దిశగా అమెరికాలో విశేష గుర్తింపు పొందిన ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (WETA) తన సేవలను ఇప్పుడు భారత దేశానికి విస్తరించింది. మహిళలను అన్ని రంగాల్లో నాయకులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వెటా ఇండియాను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథులుగా హాజర య్యారు. వెటా ఫౌండర్, చైర్‌పర్సన్ ఝాన్సీ రెడ్డి వారికి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

అదేవిధంగా భారతీయ మహిళా జాతీయ సమాఖ్య సీనియర్ నాయకురాలు ప్రేమ్ పావని, భారతీయ మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, వెటా ప్రతినిధులు అభితేజ కొండ, సునీత గంపా, శైలజా కల్లూరి, విశ్వ వేమిరెడ్డితో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కార్య క్రమంలో పాల్గొన్నారు.

ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహిళల అభివృద్ధి అంటే కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాదని, విద్య, నాయకత్వం, ఆర్థిక స్వావలంబన, సాంకేతిక నైపుణ్యాలు, వ్యాపార అవకాశాలు, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు వెటా ఇండియా ఒక బలమైన వేదికగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికాలో ఇప్పటికే మహిళల నెట్‌వర్కింగ్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్, కెరీర్ గైడెన్స్, వ్యాపార అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా వేలాది మంది మహిళలకు చేయూతనందించిన వెటా.. ఇప్పుడు భారత్‌లోనూ అదే స్ఫూర్తితో సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. గ్రామీణ మహిళల నుంచి పట్టణ మహిళల వరకు ప్రతి ఒక్కరికీ నాయకత్వ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, స్టార్టప్‌లు, డిజిటల్ అవగాహన, మహిళా హక్కులు, ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెటా ప్రతినిధులు తెలిపారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సమాజంలో నిర్ణయాత్మక పాత్ర పోషించేలా తీర్చిదిద్దడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విదేశాల్లో విజయవంతంగా కొనసాగుతున్న ఈ సంస్థ సేవలు భారతదేశానికి విస్తరించడం మహిళా సాధికారత దిశగా మరో కీలక అడుగుగా పలువురు అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి ప్రతిభను వెలికితీయడంతో పాటు సమాజ సేవలో భాగస్వాములను చేయడమే వెటా ఇండియా ప్రధాన ధ్యేయమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి మహిళా నాయకులు, యువతులు, సామాజిక కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, వైద్యులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై వెటా ఇండియా ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. మహిళా సాధికారతకు ఇది ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికే కార్యక్రమంగా పలువురు అభివర్ణించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి..

- నిరుపేదలకు నాణ్యమైన పక్కా ఇళ్లు అందించడమే లక్ష్యం
- ఫేజ్-2 మంజూరుకు ముందే మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ ఆదేశం
- గుడిసెలు, రేకుల ఇళ్లలో నివసిస్తున్న పేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం
- క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో పారదర్శకత, నాణ్యత, వేగం తప్పనిసరిగా ఉండాలని, పక్కా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సకాలంలో గృహాలను అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ సూచించారు. ఫేజ్-2లో కొత్త ఇళ్ల మంజూరుకు ముందే మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. బుధవారం గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామం, జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 2వ, 10వ వార్డులు, వీవర్స్ కాలనీ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను, అలాగే బాణాపురంలోని రెండు పడకగదుల (2BHK) ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన అధికారులు ఇంటి నిర్మాణానికి ఇప్పటివరకు అయిన ఖర్చు, ప్రభుత్వం నుంచి అందిన బిల్లులు, నిర్మాణ సామగ్రి కొనుగోలు, పనుల పురోగతి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రత్యేకంగా కడకంచి అబ్బమ్మ అనే లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు, ప్రభుత్వం నుంచి అందిన ఆర్థిక సాయంతో నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో తెలుసుకున్నారు. దశల వారీగా విడుదలయ్యే నిధులను సక్రమంగా వినియోగించుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం రేకుల ఇళ్లు, గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల పరిస్థితిని పరిశీలించిన అధికారులు, అత్యంత నిరుపేదలు, సొంత పక్కా ఇల్లు లేని కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణం కోసం అధికంగా అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా జాగ్రత్త పడాలని లబ్ధిదారులకు సూచించిన గృహ నిర్మాణ శాఖ ఎండీ, ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా బాణాపురంలోని 2BHK గృహ సముదాయాలను పరిశీలించిన అధికారులు, తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను త్వరగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

పర్యటనలో గుడిసెల్లో నివసిస్తూ కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్న కుటుంబాలను గుర్తించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వారికి తక్షణమే ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా గృహ వసతులతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

ఈ పర్యటనలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే నా కర్తవ్యం:ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

- బచ్చన్నపేట మండలం లింగంపల్లిలో రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ఉపాధి హామీ నిధులతో గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
- నాణ్యతతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశం

**జనగామ, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తన కర్తవ్యమని, ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక వసతిని కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. బుధవారం జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) నిధులతో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి, భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరత లేకుండా రహదారులు, కాలువలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర అవసరాలను దశలవారీగా తీర్చేందుకు కృషి చేస్తున్నానన్నారు.

"ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనులను నిర్దేశిత



గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామీణాభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని ప్రాధాన్యతతో చేపడతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బలమైన ఓటరు జాబితాతో బలమైన ప్రజాస్వామ్యం

- జూన్ 25 నుంచి సర్ -2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభం..
- ప్రతి అర్హుడికి ఓటు హక్కు
- ప్రతి పౌరుడికి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం
- జి.మధుసూదన్ రెడ్డి దేవరకద్ర శాసన సభ్యులు.



**దేవరకద్ర జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** దేవరకద్ర మునిసిపాలిటీలో ఏర్పాటుచేసిన సర్ పై అవగాహనా సదస్సులో పాల్గొన్న జీఎమ్ఆర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఓటరు నమోదు ప్రక్రియ అత్యంత కీలకమైన బాధ్యత అని దేవరకద్ర శాసన సభ్యులు జిమ్మెర్ పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధం కావాలి. కొత్త ఓటర్ల నమోదుతో పాటు, ఓటరు జాబితాలో ఉన్న పొరపాట్ల సవరణ, చిరునామా మార్పులు, పేర్ల చేర్పులు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని స్పష్టం చేశారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి. అర్హత ఉన్న ఏ ఒక్క పౌరుడి పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగించకుండా కృషి చేయాలి అని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు ప్రతి పౌరుడికి ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం బలమైన ఓటరు జాబితాతో బలమైన ప్రజాస్వామ్యం, మన ఓటు... మన హక్కు.. మన భాగస్వామ్యం... మన భవిష్యత్తు అని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## ప్రైవేటుకు పంపం ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

- ముగ్ధంపురంలో మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేసిన గ్రామస్తులు, కౌన్సిలర్లు



**నర్సంపేట, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రైవేట్ బడికి మా పిల్లల్ని పంపబోమని ప్రభుత్వ బడికి పంపి నాణ్యమైన విద్యను అందిస్తామని నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ముగ్దంపురం గ్రామ కౌన్సిలర్లతోపాటు గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాల పరిరక్షణ కమిటీ చైర్మన్ పూజిత అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా 11వ వార్డు కౌన్సిలర్ చీకటి సరూప ఒదయ్య, 12వ వార్డు కౌన్సిలర్ రామ గోపి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల లక్షల ఖర్చులు చేసి ప్రైవేటు బడికి పంపించే బదులు నిష్ణాతులైన అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే విద్యాబుద్ధులు చెప్పించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గతంలో కంటే ఇప్పుడు ప్రభుత్వ బడులలో ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం పౌష్టికమైన భోజనం అందిస్తున్నారని దానికి తోడు క్రమశిక్షణ కలిగిన విద్యాబోధన దొరుకుతుందని తద్వారా ప్రభుత్వ బడులు పదికాలాలపాటు నిలబడతాయని వారు స్పష్టం చేశారు. మనబడిని మనమే రక్షించుకుందాం . ప్రైవేట్ వద్దు ప్రభుత్వమే ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీంతో ఏకీభవించిన గ్రామస్తులు మూకుమ్మడిగా ప్రతిజ్ఞ చేసి నేటి నుండి గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడికి పంపుదామని ప్రవేట్ బడికి పంపబోమని స్పష్టం చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో చదివే విద్యార్థుల సౌకర్యార్థం ఆటోలు షూ తదితర సౌకర్యాలు సమకూరుస్తామని గ్రామస్తులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్మయ్య, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎం లు యువతీ యువకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క కరోనా సేవలను స్ఫూర్తిగా తీసుకొని "ఫ్రీవిల్ ఫౌండేషన్" స్థాపన

- సీతక్కకి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు మహిళలు..
- "ఫ్రీవిల్ ఫౌండేషన్" టీం ఆద్వర్యంలో 30 వృద్ధుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క




**తాడ్వాయి/ములుగుజిల్లా ప్రతినిధి జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం ,ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో 30 వృద్ధుల కుటుంబాలకు ఒక నెల కు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఆర్గనైజేషన్ సెక్రటరీ జాలిగపు జంపన్న ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రీ సీతక్క మాట్లాడుతూ యువత ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణం అని అన్నారు , పేదలకు సహాయం చేయడం దేవుడిచ్చిన వరం అని కొనియాడారు.. "ఫ్రీవిల్ ఫౌండేషన్" వ్యవస్థాపకులను , ఆర్గనైజేషన్ సెక్రటరీ జాలిగపు జంపన్న ని అభినందించారు... ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అరెమ్ లచ్చు పటేల్ , స్థానిక ఉపసర్పంచ్ కాక రంజిత్ , మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత , జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ , సీనియర్ నాయకులు కడారి లక్ష్మయ్య , నార్లపూర్ సర్పంచ్ తోలెం కృష్ణ , ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ రెడ్డి , మండల నాయకులు మడకం శోభన్ , వార్డ్ మెంబర్ సభ్యులు దేవులపల్లి బద్రమ్మ , చర్ప నాగమణి , కార్యకర్తలు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలం

- వచ్చేది మళ్లీ గులాబీ రాజ్యమే
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజక వర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు విచ్చేసిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీ రామారావు (కేటీఆర్) కి ఖమ్మం జిల్లా ప్రజల తరఫున మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వం లోనే తెలంగాణ సమాజానికి శ్రీరామరక్ష అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం సత్తుపల్లి లో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, చావు నోట్లోకి వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆయన కష్టం వల్లే నేడు తెలంగాణ సస్యశ్యామలమైందని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో జరిగిన అద్భుత ప్రగతి అంతా కేసీఆర్ దూరదృష్టి వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. రాబోయే తరాల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఇలాంటి ఉత్తమ నాయకుడిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గతంలో ప్రజలు చేసిన చిన్న పొరపాటును సరిదిద్దుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే తీవ్ర వ్యతిరేకత మొదలైందని పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఐదేళ్ల కాలపరిమితిలో ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు గడిచిపోయాయి. మిగిలిన కాలం కూడా త్వరలోనే ముగుస్తుంది. రాబోయే రెండేళ్లలో (2027, 2028 సంవత్సరాలు) ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. అప్పటివరకు ప్రజలు ఓపిక పట్టాలని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఖమ్మం కోటపై మళ్లీ గులాబీ జెండాను ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నో పార్టీలకు అవకాశమిచ్చిన ఖమ్మం జిల్లా ప్రజలు, ఈసారి జిల్లాకు ఎంతో చేసిన కేసీఆర్ కి, బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ మద్దతుగా నిలవాలని, సత్తుపల్లి నియోజక వర్గంలో గులాబీ జెండాను రెపరెపలాడించాలని ఆయన కోరారు.

## మెలిగిరి పేట అభివృద్ధి తన లక్ష్యం

### - గ్రామ సర్పంచ్ షాబుద్దీన్



**సంగారెడ్డి, (జర్నలిస్ట్ ఫైల్) :** మెలిగిరి పేట్ గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ గ్రామ అభివృద్ధి తన లక్ష్యం ముందుకు సాగుతున్నారు 10 లక్షల గ్రాండ్ తో సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు గ్రామ ప్రజల సహాయ సహకారాలు ఉంటే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ ఉపసర్పంచ్ యాదయ్య వార్డు సభ్యులు పోలీస్ పద్మమ్మ మల్లారెడ్డి జయమ్మ సంగారెడ్డి రాములమ్మ సాబేరా శ్రీనివాస్ మరియు గ్రామ పెద్దలు రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దానయ్య గొల్ల మాణిక్యం నీలి వీరన్న ఉషయ్య రియాజ్ గొల్లబిచ్చయ్య అనీఫ్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలను సమాజమే బలోపేతం చేయాలి



**నేలకొండపల్లి (జర్నలిస్ట్ ఫైల్):** స్థానిక మండల పరిషత్ అమ్మగూడెం పాఠశాలకు ఖమ్మం నివాసి చిక్కుళ్ళ శ్రీకాంత్ కుటుంబం 20వేల రూపాయలతో నోటు పుస్తకాలను ఉచితంగా బహుకరించి దాతృత గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూఈ సమాజంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి అంటే సమాజమే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ గూడెం గ్రామ వైస్ ప్రెసిడెంట్ వేణు మాట్లాడుతూ మీ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే పంపాలని వారు తల్లిదండ్రులను కోరారు . ఆయన మాట్లాడుతూ మేము గత ఐదు సంవత్సరాల నుండి ఈ పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేసుకుంటూ తల్లిదండ్రులకు మీ పిల్లలని, ప్రభుత్వ పాఠశాలకు పంపాలని చాలా సందర్భాల్లో మాట్లాడి బలోపేతం చేయడం జరిగింది. ఇక నుండి మన ఊరి పాఠశాలలోనే పిల్లలందరిని చదివించాలని వారు తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, రాజేశ్వరపురం ఎల్ ఈఎల్ హెచ్ ఎం నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ కళావతి, ఉపాధ్యాయురాలు జ్యోతిర్మయి, విద్యార్థిని, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్



**ఖమ్మం, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ కోరారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్వోలు) శిక్షణలు నిర్వహించడంతో పాటు అవసరమైన పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారంలు రెండు అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఒక ఫారం బీఎల్వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటిని బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్వోలు, బీఎల్ఏలు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయపడతారని, ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఏలు బీఎల్వోలతో కలిసి వెళ్లవచ్చని తెలిపారు. బీఎల్వోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించగా, బీఎల్ఏలు తమ రాజకీయ పార్టీలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు.విదేశాల్లో, ఇతర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు, సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓటర్లు ఆన్లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని, లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత బీఎల్వోకు వివరాలు అందించవచ్చని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని, ఓటరు పేరు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలపై ఆగస్టు 30, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అన్ని అభ్యంతరాలను సెప్టెంబర్ 28, 2026 నాటికి పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు.ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలో వివరించే ట్యుటోరియల్ వీడియోలను సిద్ధం చేశామని, ఫారాలతో పాటు వివరణాత్మక కరపత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కూడా తప్పని సరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. మ్యాపింగ్ అనేది కేవలం ప్రీ-ఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రమేనని, ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయడానికే అది ఉపయోగమని, అది ఫారానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు.2002 ఎస్ఐఆర్ జాబితాలో దేశంలోని ఎక్కడైనా ఓటు నమోదై ఉన్నట్లయితే ఆ వివరాలను ప్రస్తుతం ఇవ్వవచ్చని తెలిపారు. ముఖ్యంగా వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని అన్నారు. 2002 ఎస్ఐఆర్ ఓటు ఆధారంగా ఆరుగురు కుటుంబ సభ్యులను అనుసంధానం చేయవచ్చని వివరించారు.డూప్లికేట్ ఓటర్లను గుర్తించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒకే పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాలతో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి, బీఎల్వోలు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ తాజా సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి సందేహానికి సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇది ఎనిమిదవ ఎస్ఐఆర్ కార్యక్రమమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను క్లియర్ గా ఉంచేందుకు ఎస్ఐఆర్ ఉపయోగపడుతుందని వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండవని స్పష్టంచేశారు. ఫారం సమర్పించిన ఓటరు పేరును నిబంధనల ప్రకారం తొలగించబోమని వెల్లడించారు.అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివిధ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురం గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఏస్





**ఖమ్మం, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :**

జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఏస్ అన్నారు. బుధవారం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణం, మౌలిక వసతులు, నిర్మాణ పనులు, యంత్రాల ఏర్పాట్లపై సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఏస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన గోద్రెజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఫ్యాక్టరీతో పాటు ఆధునిక రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో రైతులు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, సందేహాలు, సమస్యలకు నిపుణుల సలహాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ మూడు సంవత్సరాల వరకు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు.సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్లో స్థిరమైన డిమాండ్ కలిగిన లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని తెలిపారు.గోద్రెజ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే అవకాశం లభిస్తుందని, రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైతులకు మరింత లాభం చేకూరుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ వద్దకు అవసరమైన రహదారులు, విద్యుత్ సబ్స్టేషన్, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా జిల్లా పరిపాలన తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకల్లో అన్నదానం, పండ్ల పంపిణీ ..

**మియాపూర్, జూన్ 25 :** శేరిలింగంపల్లి ఐకానిక్ పర్సనాలిటీ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్‌లోని వివేకానంద ఆశ్రమంలో అన్నదాన మహా సేవ, పండ్ల పంపిణీ మరియు కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది."మానవ సేవే మాధవ సేవ అనే మహోన్నత స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనాథ చిన్నారులు, వృద్ధాశ్రమ వాసులకు అన్నదానం పండ్ల పంపిణీ చేసి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తనయుడు వైభవ్ కృష్ణ,అభిషేక్ గౌడ్ పాల్గొని, వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ వ్యవస్థాపకులు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ మాట్లాడుతూ వి. జగదీశ్వర్ గౌడ్ విశిష్ట నాయకత్వం మరియు ప్రజాసేవా ప్రయాణాన్ని కొనియాడారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా, శేరిలింగంపల్లికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన వ్యక్తిత్వంగా, ప్రజాసేవను రాజకీయాల కంటే గొప్ప బాధ్యతగా భావించే నాయకుడిగా జగదీశ్వర్ గౌడ్ నిలిచారని పేర్కొన్నారు.ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, శేరిలింగంపల్లి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. హ్యాట్రిక్ కార్పొరేటర్‌గా, ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకున్నారని కొనియాడారు.యువతకు స్ఫూర్తిగా, మహిళలకు ధైర్యంగా, పేద ప్రజలకు భరోసాగా, పార్టీ కార్యకర్తలకు మార్గదర్శిగా నిలుస్తున్న జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం సేవ, సమర్పణ, నిబద్ధతకు ప్రతిరూపమని పేర్కొన్నారు.నాయకత్వం అంటే పదవి కాదు ప్రజల కోసం నిలబడే ధైర్యం ప్రజల మనసుల్లో స్థానం సంపాదించే వ్యక్తిత్వం అదే వి. జగదీశ్వర్ గౌడ్ అని యలమంచి ఉదయ్ కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమం ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన ఒక మహోన్నత నాయకుడికి అంకితమైన సేవా నివాళిగా నిలిచింది. ప్రజల ప్రేమ, విశ్వాసాలను తన బలంగా మార్చుకుని ముందుకు సాగుతున్న జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం భవిష్యత్ తరాలకు



స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సునీల్,గిరి,నడిమింటి కృష్ణ, అమర్నాథ్, మూర్తి, సాంబశివరావు, బాలకృష్ణ, రంగారావు, వల్లభనేని సత్యనారాయణ, నాగేశ్వరరావు, భాస్కర్ గౌడ్,రాంచందర్ గౌడ్,రవి కుమార్ గౌడ్,శేఖర్ గౌడ్,నర్సారెడ్డి,సురేష్,కామినేని శ్రీనివాస్, శ్రీకాంత్, శరత్, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, నవీన్, సత్య, మురళి, భార్గవ్, శ్రీరామ్, అశోక్, వినోద్, నందు, అంజి, గోపి, శశి, రమేష్, గోపాల్, సన్ని, శివ, రాజేష్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 30 న రైతు ఆశ్వీరాద సభ ను విజయవంతం చేయాలి - నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు . 30 న మధిర నియోజకవర్గం,చింతకాని మండలం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయుటకు జిల్లాలోని ఖమ్మం నియోజకవర్గానికి శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, పాలేరు నియోజకవర్గానికి టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, వైరా నియోజకవర్గానికి స్థానిక శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లను ఆయానియోజకవర్గాలకు ఇంచార్జిలుగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని, నియోజకవర్గ బాధ్యులు అందరు ఆయా నియోజకవర్గాల పరిధిలో అధిక సంఖ్యలో రైతులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొనేలా చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.

# కూకట్‌పల్లి దేవినగర్‌లో కట్ట మైసమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహణ



**కూకట్‌పల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దేవినగర్‌లో ఉన్న కూకట్‌పల్లి గ్రామదేవత నల్లచెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా వ్యవసాయ పనులు సాగించాలని, పాడిపంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.అలాగే కూకట్‌పల్లిలోని నల్లచెరువు కట్టను కాపాడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న మైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రజల కష్టసుఖాలను తొలగించి అందరినీ రక్షించాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, దేవినగర్ వాసులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**రాజేంద్రనగర్, (జర్నలిస్ట్ ఫైల్) :** భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా,వికారాబాద్ జిల్లా సిపిఐ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 25 26 తేదీలలో శంషాబాద్ లోని ఎలైట్ హోటల్లో నిర్వహిస్తున్నామని పాలమాకుల జంగయ్య తెలిపారు.బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండో ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓట్లేసిన ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు.సర్ తీసుకొచ్చి ప్రాథమిక ఓటు హక్కును కాలరాసే కుట్ర చేస్తున్నదని ఆయన ఆరోపించారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి పార్టీ ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని ఈవీఎం ట్యాంపరింగ్ చేసి గెలుస్తున్నాదని ఆయన విమర్శించారు.బిజెపి కి గాని నా మోడీ ప్రభుత్వానికి గాని దమ్ము ధైర్యం ఉంటే బ్యాలెట్ పేపర్ల



ద్వారా ఓట్లు వేసి గెలవాలని ఆయన అన్నారు.సిపిఐ పార్టీ ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ఓటు వినియోగదారులకు అందరికీ సాధారణ ప్రజలకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.జూన్ 25,26 తేదీలలో జరిగే సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు.

# విద్యార్థులకు లాప్టాప్ లు అందజేసిన కేటీఆర్




**ఖమ్మం, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా సత్తుపల్లి కి వచ్చిన ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదే వేదికపై ఇద్దరు పేద విద్యార్థులకు లాప్టాప్ అందజేశారు. పెనుబల్లి మండలం కరాలపాడు గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి వెంకటకృష్ణ, కల్లూరు పట్టణానికి చెందిన ఇద్దరు పేద విద్యార్థులు ల్యాప్టాప్ లు కొనుక్కోలేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారికి సత్తుపల్లి రానున్న కేటీఆర్ చేతుల మీదుగా అందించాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. సందర్భంగా బుధవారం కేటీఆర్ కార్యక్రమంలో కల్లూరు పట్టణానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు దీక్షిత్ నాయక్, అఫ్రోస్ సమీనా లకు కేటీఆర్ చేతుల మీదుగా ల్యాప్టాప్లు అందజేశారు.

# కనులపండువగా కల్యాణ వెంకటేశ్వర స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం

**నేరెడ్‌మెట్,(జర్నలిస్ట్ ఫైల్):** వినోబానగర్‌లోని శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు బుధవారం నిర్వహించిన స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం భక్తులకు కనులపండువగా నిలిచింది.ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ మూలమంత్ర హవనం, గణపతి హవనం, దుర్గా హవనం, నవగ్రహ హవనాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం నిత్య పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తర్వాత శ్రీనివాస స్వామివారి తిరుకల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిపారవశ్యంలో పాల్గొన్నారు.కార్యక్రమాల్లో దేవస్థాన పాలక మండలి సభ్యులు, జీవితకాల సభ్యులు, భగవద్బంధువులు, మహిళలు, యువతతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు విశేషంగా పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించగా, కల్యాణ మూర్తులకు 108 స్వర్ణపుష్పార్చన, కుంకుమార్చన, మూలమంత్ర హవనం, రుద్ర హవనం తదితర విశేష పూజలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపు ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల జయజయధ్వానాల నడుమ వైభవంగా సాగింది. కార్యక్రమాల ముగింపులో నిత్య పూర్ణాహుతి, బలిహరణం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాల చివరి



రోజైన గురువారం మహా పూర్ణాహుతి, చక్రస్నానం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ వెల్లడించింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

# రహదారుల పై గేదెలు కట్టేసినందుకు పంచాయతీ నోటీసులు అందజేత

**నేలకొండపల్లి, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** మండలం లోని మంగాపురంతండా పంచాయతీ లోని చిన్నతండా లో రహదారి పై గేదెలు కట్టేసిన వారికి పంచాయతీ



అధికారులు నోటీసులు జారీ చేశారు. గ్రామానికి చెందిన తేజావత్ బాల్యా అనే, మరి కొంత మంది రహదారి ని పై గేదెలు కట్టేశారు. దీని వలన గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం పై తండాకు చెందిన ధీరావత్ పుష్పావతి అనే మహిళ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరాలు విచారణ కు ఆదేశించారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణమూర్తి గేదెలు కట్టేసిన బాల్యా తో పాటు మరి కొంత మందికి నోటీసులు అందించారు. పంచాయతీరాజ్ "యాక్ట్ ప్రకారం మీ పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడారు. రహదారు లపై గేదెలు కట్టేసి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లైసెన్స్ సర్వేయర్లు నిరసన కార్యక్రమం విజయవంతం

**హైదరాబాద్, జూన్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :** ఎల్ఎస్ఎస్ రాష్ట్ర భవన్ వద్ద నిర్వహించిన మహా నిరసన కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి లైసెన్స్ సర్వేయర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేయర్లు తమ ప్రధాన డిమాండ్లైన కమిషన్ విధానం రద్దు చేసి నెలకు రూ 30,000 గౌరవ వేతనం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అక్కడే ఉన్న డిపార్ట్మెం ట్ ఉన్నతాధికారి జేడీ తో సర్వేయర్ల ప్రతినిధులు సమావేశమై తమ సమస్యలను వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన, ఆమె రాబోయే రోజుల్లో సర్వేయర్లకు మంచి శుభవార్త అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా అధ్యక్షులు విక్రమ్ వర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, వైస్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణరావు, ట్రెజరర్ కబీర్ దాస్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, జిల్లా లో ఉన్న లైసెన్స్ సర్వేయర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా పేరు పేరునా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.



## డయల్ యువర్ ఎమ్మెల్యేలో ప్రజా సమస్యలపై తక్షణ స్పందన



○ పరిష్కారానికి అధికారులకు ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు ఆదేశాలు

**ప్రత్తిపాడు (జర్నలిస్ట్ ఫైల్):** ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో వే టూ న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన రోడ్లు, డ్రైనేజీ, రెవెన్యూ, మౌలిక వసతుల సమస్యలను సమస్యలను నేరుగా విని సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించగా, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ పనిచేస్తున్నామని తెలిపారు. "డయల్ యువర్ ఎమ్మెల్యే" వంటి కార్యక్రమాలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కచ్చితంగా ఫాలోఅప్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీంచిన ప్రత్యేకాధికారి వందనం



**కాకుమాను (జర్నలిస్ట్ ఫైల్ ):** మండల కేంద్రం అయిన కాకుమాను అంబెడ్కర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని మండలం ప్రత్యేకాధికారి వందనం, ఎంపీడీఓ ఉషారాణి లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి వందనం విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు, విద్యార్థులకు, బాలింతలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికహారం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల లోపల వంట గది ని పరిశీలించారు. పౌష్టికహారం ను పరిశీలించారు. భవనం శిదిలావస్థకు చేరిందని ఉన్నతధికారుల దృష్టి కి తీసుకువెళ్ళి నూతన భవనం లేదా మరమ్మత్తులు కొరకు తెలియజేస్తామన్నారు. కొద్ది సమయం చిన్నారులతో సరదాగా ముచ్చట్టించ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ తమలపాకుల ఉషారాణి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వెంకాయమ్మ, పి ఆర్ ఎ ఈ రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక లో దహన ప్లాట్ ఫామ్



○ రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు

**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :**రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం మరియు రోటరి క్లబ్ ఆఫ్ డెక్కన్ హైదరాబాద్ వారి సహకారంతో డేర్ ప్రాజెక్ట్ క్రింద సోమ సుందర పాలెం లోని స్మశాన వాటిక లో దహన ప్లాట్ ఫామ్ ను రోటరీ డిస్టిక్ 3150 గవర్నర్ డాక్టర్ సోమవరపు వెంకటరాం ప్రసాద్ చే ప్రారంభించారు. అనంతరం పర్యావరణ రక్షణ కొరకు మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిస్టిక్ గవర్నర్ ఎస్ వి రామ్ ప్రసాద్ పాత రోడ్డు ఎంతో హర్షనియమని ఆయన తెలియజేశారు. ఈ క్లబ్ ద్వారా సమాజానికి అవసరమైన సేవలు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకి సహకరించిన డక్కన్ క్లబ్ డేర్ ప్రాజెక్ట్ చైర్మన్ త్రిపురనేని మురళి డెక్కన్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ కన్నెగంటి మురళీకృష్ణ, గ్రామ పెద్దలు కేసన హనుమంతరావు, వాకా వీరాంజనేయులు, కేశన అచ్యుతరామయ్య, వాకా అర్జున్, జొన్న బాలశంకర్, క్లబ్ సభ్యులు ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి సరోజబాబు, కొల్లి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, ఆలపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ శిఖరాలకు జాబ్ మేళా తొలి మెట్టు : ఎమ్మెల్యే నసీర్

- ○ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి
- ○ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి
- ○ స్కిల్ కమ్యూనికేషన్స్ మెరుగుపరుచుకోవాలి
- ○ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన వైపు అడుగులు
- ○ మెగా జాబ్ మేళాలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- ○ జాబ్ మేళాకు 1015 మంది హాజరు
- ○ 307 మందికి నియామక పత్రాలు అందజేత



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :**యువత నైపుణ్యానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మెగా జాబ్ మేళా యువత విజయ శిఖరాలకు తొలి మెట్టు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో స్థానిక కోడిగుడ్డు సత్రంలోని వెల్ఫేర్ హాస్టల్లో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పని చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రానికి లక్షల కోట్లతో పరిశ్రమలు తీసుకొచ్చారని చెప్పారు. యువత చదువులకు తగిన ఉద్యోగాల కల్పనకు తగిన అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇది నిరుద్యోగులకు మంచి అవకాశమని తెలిపారు. తమ బిడ్డలకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతూ ప్రతి నిత్యం తల్లిదండ్రులు కలుస్తుంటారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పిల్లలను నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కేవలం చదువులు, ర్యాంకులతోనే ఉద్యోగాలు రావని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా స్కిల్స్ ఉంటేనే ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని తెలిపారు. మెగా జాబ్ మేళాకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఇది గొప్ప అనుభవంగా మారుతుందని, మరో అవకాశాలకు పునాదిగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రానికి ఇప్పటికే గూగుల్, క్వాంటమ్ వ్యాలీ వంటి అనేక గొప్ప సంస్థలు వచ్చాయని, ఉద్యోగాలు వెల్లువ రానుందని తెలిపారు.

**1015 మంది పైగా హాజరు.. 307 మందికి ఉద్యోగాలు**

జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్, రిటైల్, ఆటోమొబైల్ సేవా రంగాలకు చెందిన సుమారు 20కిపైగా ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. మెడ్‌ప్లస్, వరుణ్ మోటార్స్ వంటి ప్రసిద్ధ సంస్థలు ప్రతినిధులను అభ్యర్థులను నేరుగా ఇంటర్వ్యూ చేశారన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన అభ్యర్థులకు ఈ మేళాలో అవకాశాలు కల్పించామని చెప్పారు. మొత్తం 1015 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా 307 మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో స్కిల్ కమ్యూనికేషన్ కార్పొరేషన్ అధికారి సంజీవరావు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అభినవ్, ఎల్లావుల అశోక్, గౌస్, జమీర్ పఠాన్, సూరే శ్రీను, ఎస్‌ఎస్పీ జాదా, చల్లా ఆంజనేయ ప్రసాద్, బాబూరావు, సత్యం, ఏల్చూరి కిరణ్, అల్లం బాజీ, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28వ తేదీన చత్రపతి శివాజీ పట్టాభిషేకం మహోత్సవం



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్) :** ఈనెల 28 వ తారీఖున చత్రపతి శివాజీ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకొని చత్రపతి శివాజీ స్మారక సమితి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ తెనాలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గా చేతుల మీదగా బైక్ ర్యాలీ యొక్క కరపత్రాలను ఆవిష్కరించారు. ఫణిదపు దుర్గా మాట్లాడుతూ తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ దగ్గర నుంచి ప్రారంభమయ్యే శివాజీ చౌక్ వరకు ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. తెనాలి నియోజకవర్గ పరిసర ప్రాంతా యువకులు, మేధావులు, ప్రముఖులు మహిళలు, ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ చత్రపతి శివాజీ మహారాజ్ గారు హిందూ ధర్మం కోసం వారు చేసిన త్యాగాలను ఆయన కొనియాడారు. అదేవిధంగా చత్రపతి శివాజీ స్మారక సమితి కార్యనిర్వహక అధ్యక్షులు మైల హరికృష్ణ మాట్లాడుతూ నెల 28వ తారీఖున తెనాలి మార్కెట్ యార్డ్ దగ్గర్నుంచి ప్రారంభమయ్యే చత్రపతి శివాజీ మహారాజ్ ర్యాలీకి ముఖ్య అతిధులుగా బోడే రామచంద్ర యాదవ్, భారత చైతన్య యువ జన పార్టీ అధ్యక్షులు, బిజెపి ఎస్సీ మోర్చా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పనతాల సురేష్, తెలంగాణ హిందూ ధర్మ రక్షణ ఫ అధ్యక్షులు చికోటి ప్రవీణ్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మం కోసం వారు చేసిన ఎన్నో త్యాగాలు మరువలేనివి, చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో హిందువులంతా ఏకం అవ్వాలని కోరుతూ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చత్రపతి శివాజీ స్మారక సమితి కమిటీ సభ్యులు చీమలదినే విజయ్, పోతర్లంక చైతన్య, రాచవుల సాయిరామ్, తడిబోయిన సాయి కోటేశ్వరరావు, ఆరాధ్యుల అంకమ్మ రావు, బంటి, మైలా నాగార్జున, బాల కృష్ణ, గోపాల్, తడివక శివసాయి కృష్ణ తదితరులు పాల్గొనారు.

## ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

○ కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ బీఎల్ఓ సూపర్‌వైజర్లను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన బీఎల్ఓ సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలోని ఓటర్లను 2002 ఎన్నికల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, వాటి డిజిటలైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో జరగడం లేదని కమిషనర్ పేర్కొన్నారు. డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసేందుకు శనివారం, ఆదివారం రోజుల్లో తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత బీఎల్‌ఓలు తమ పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తారని చెప్పారు. బీఎల్‌ఓలు నిర్దేశిత సమయాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఉండేలా సూపర్‌వైజరీ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. గృహాలకు వచ్చే బీఎల్‌ఓలకు సరైన వివరాలు అందించి ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌వో, అదనపు కమిషనర్ సాంబశివరావు, డిప్యూటీ కమిషనర్, వెస్ట్ ఏఈఆర్‌వో సి. హెచ్. శ్రీనివాస్, సిటీ ప్లానర్ రాంబాబు, డీసీపీ సూరజ్ కుమార్, బాలాజీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ల ద్వారా జరిగే సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

○ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికలు, మెసేజింగ్ యాప్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుని వివాహం పేరుతో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నట్లు, ఉన్నత హోదాల్లో ఉన్నట్లు తప్పుడు వివరాలు చెబుతూ నమ్మకం సంపాదించి, వివాహం పేరుతో డబ్బులు వసూలు చేసే ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.

మ్యాట్రిమోనీ సైట్లు లేదా సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తుల వివరాలను పూర్తిగా ధృవీకరించుకోవాలని, వ్యక్తిగతంగా కలుసుకోకుండా లేదా కుటుంబ సభ్యులతో నిర్ధారణ చేసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పంపవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ, ఓటీపీ వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదన్నారు. అలాగే అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయకుండా, బిట్‌కాయిన్, ఫారెక్స్ లేదా అధిక లాభాల పెట్టుబడుల పేరుతో వచ్చే ఆఫర్లను నమ్మవద్దని హెచ్చరించారు. సీబీఐ, ఈడీ, కస్టమ్స్, పోలీసు అధికారులు లేదా ఇతర ప్రభుత్వ సంస్థల పేరుతో వీడియో కాల్స్ చేసి బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియా వేదికల్లో అపరిచితుల స్నేహ అభ్యర్థనలను అంగీకరించే ముందు జాగ్రత్త వహించాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అపరిచితులపై గుడ్డిగా నమ్మకం ఉంచకుండా అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా సైబర్ మోసాలను నివారించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

## స్త్రీ శక్తి కార్యక్రమంలో 30 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** మంగళగిరి నియోజకవర్గంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమం కింద ఉచిత కుట్టు శిక్షణ 80వ బ్యాచ్ విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా మంగళగిరి టౌన్, రూరల్ ప్రాంతాలకు చెందిన 30 మంది మహిళలకు 60 రోజుల పాటు శిక్షణ అందించి, శిక్షణ పూర్తిచేసిన వారికి గురువారం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో సర్టిఫికెట్లు, ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే వేలాది మంది మహిళలు ఈ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పొందుతూ కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్నారని చెప్పారు.

మహిళా సాధికారతకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి ఆదర్శనీయమని భూలక్ష్మి కొనియాడారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, పట్టణ టీడీపీ ఉపాధ్యక్షురాలు వాస పద్మావతి, మండల మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, అంగన్వాడీ సెల్ ఉపాధ్యక్షురాలు మోతుకూరి సుజాత, పట్టణ మహిళా కార్యదర్శి వెలుగోటి అన్నపూర్ణ, శిక్షకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఆదాయాలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు



○ మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర

**మైదుకూరు (జర్నలిస్ట్ ఫైల్):**వ్యవసాయ మార్కెట్ కమిటీ లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులు స్వతహాహ ఆన్లైన్లో ఈ రసీదు లేదా పర్మిట్ తీసి సరుకు ఎగుమతి చేయు వాహనదారులకు ఇచ్చి పంపాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్రకు వెంకి పత్రం ద్వారా తెలియజేశారు జూలై 1వ తేదీ నుంచి చెక్ పోస్టుల వద్ద నగదు రహిత రసీదులు పొందేందుకు మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యాడ్ కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఈ రవాణా విధానంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్కెట్ యార్డ్ ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఇప్పటివరకు మార్కెట్ కమిటీ పరిధిలో వ్యవసాయ వాణిజ్య పంటలు ఉత్పత్తులు రవాణాకు అధికారులు మాన్యువల్ పద్ధతిలో పర్మిట్ జారీ చేసే వారిని ఇకపై ఈ విధానానికి స్వస్తి పలికి ఆన్లైన్లోనే పర్మిట్ లు ప్రభుత్వం జారీచేస్తుందన్నారు.

ఈ విధానం ద్వారా లోపాలు అక్రమాలకు ప్రభుత్వం చెక్ పెడుతుందన్నారు వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోకుండా పర్మిట్లు లేకుండా చెక్ పోస్టుల సిబ్బందిని తప్పుదారి పట్టించే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు తద్వారా ప్రభుత్వానికి సెస్ రూపంలో ఆదాయం పెరుగుతుందన్నారు .

ఈ కార్యక్రమంలో మైదుకూర్ మార్కెట్ సిబ్బంది రైస్ మిల్ ఓనర్లు విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అవ్వాలి

○ జిల్లా సంయుక్త కలెక్టర్ అతోతిష్ శ్రీవాస్తవ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) పై పురోగతి , ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ , సేకరణ , ఫారాల పూర్తి , పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు , ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లతో కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అతోతిష్ శ్రీవాస్తవ సమావేశం నిర్వహించారు. జిల్లాలో సర్ కార్యక్రమం అమలు , ఓటరు జాబితా సవరణ ప్రక్రియ , బిఎల్ ఓ పనితీరు , ప్రజలకు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేయించడంపై సమావేశంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బి ఎల్ ఓ లు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.

డి ఆర్ ఓ ఎన్.ఎస్.కే. ఖాజావలి మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలు ఏ విధంగా పూర్తి చేయాలనేది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో బి ఎల్ ఓ లు బి ఎల్ ఏ లతో సమావేశాలు నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసేందుకు ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు మార్గదర్శకం చేయాలన్నారు. సమావేశపు మినిట్స్ ను యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు ఈ నెల 15 వ తేది నుండి జులై 14 వరకు రెండు ఫారాలను అందించి పూర్తి చేసిన ఫారాలలో ఒక దాని మీద ఓటరు సంతకం చేసిన ఫారాన్ని తీసుకొని , బి ఎల్ ఓ లో సంతంకం చేసిన ఫారాన్ని ఓటరుకు అందించాలన్నారు. తరువాత వాటిని డిజిటలైజేషన్ చేయాలన్నారు. ఇలా చేయడం వలన డెత్ , వలసలు , డూప్లికేట్ లను గుర్తించవచ్చన్నారు. ఈ వివరాలన్ని డి ఈ ఓ లాగిన్ లో కనిపిస్తాయన్నారు.

పోలింగ్ స్టేషన్ల మార్పులు చేర్పులకు జూలై 14 వరకు ప్రోపోజల్స్ పంపవచ్చున్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను జూలై 21 న ప్రచురించడం జరుగుతుందని, అభ్యంతరాలు , ఫిర్యాదులు ఏమైనా వుంటే జూలై 21 నుండి ఆగష్టు 20 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు , ఫిర్యాదులు జులై 21 నుండి సెప్టెంబర్ 18 పరిష్కరిస్తారని , తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22 న విడుదల చేయడం జరుగుతుందన్నారు. తాడికొండ, మంగళగిరి , తెనాలి , ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాల్లో పోలింగ్ స్టేషన్స్ లొకేషన్ మార్పులు , ప్రతిపాదించిన కొత్త పోలింగ్ స్టేషన్స్ ను రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపాయి. పొన్నూరు , గుంటూరు తూర్పు నియోజకవర్గాల్లో పోలింగ్ స్టేషన్ల పరిధిలో మార్పులపై పెండింగ్ లో వుంచడం జరిగింది.

సమావేశంలో గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు శ్రీనివాస రావు, శ్రీరమణి , డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు , ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి, రాజకీయ పార్టీల తరపున బిజెపి పార్టీ తరపున వై.వి. సుబ్బారావు, జనసేన పార్టీ తరపున త్రీనాథ్ , టీడీపి పార్టీ తరపున సీతారామయ్య, శశి కుమార్, ఓంకార్, వైసీపీ పార్టీ తరపున ప్రేమ్ కుమార్, బీఎస్పీపార్టీ తరపున చిరతనగండ్ల వాసు, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ( మార్క్సిస్ట్ ) తరపున వై. కృష్ణకాంత్ , అమ్ ఆద్మీ పార్టీ తరపున డా. సేవా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# కాపులు రాజకీయ ఆత్మపరిశీలన చేసుకోవాలి

○ శాసన మండలి బీజేపీ పక్ష నేత సోము వీర్రాజు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర రాజకీయాల్లో కాపు సామాజిక వర్గం తమ రాజకీయ అస్తిత్వం, ప్రాధాన్యతపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని శాసన మండలిలో బీజేపీ పక్షనేత సోము వీర్రాజు పేర్కొన్నారు. కాపుల కోసం పనిచేస్తామని చెప్పుకునే కొందరు నాయకులకు తమ పార్టీల్లోనే తగిన గౌరవం, గుర్తింపు లభించడం లేదని వ్యాఖ్యానించారు. వైసీపీ హయాంలో కాపు సామాజిక వర్గాన్ని రాజకీయ అవసరాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నారని ఆయన విమర్శించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించకుండా, నిర్ణయాత్మక పాత్రలకు దూరంగా ఉంచిన సందర్భాలు ఉన్నాయని సోము వీర్రాజు ఆరోపించారు. కాపు రిజర్వేషన్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని అవలంబించలేదని అన్నారు. అయితే రాష్ట్రాలకు రిజర్వేషన్ల అమలుకు అవసరమైన అధికారాలను కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కాపు అనే పేరును ప్రస్తావించడానికి కూడా కొన్ని రాజకీయ పార్టీలు వెనుకాడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్ర జనాభాలో గణనీయమైన శాతం ఉన్న కాపులు తమ హక్కులు, రాజకీయ అస్తిత్వం గురించి మాట్లాడటంలో ఎలాంటి సంకోచం అవసరం లేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కాపు సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇస్తోందని, పార్టీ కీలక కమిటీల్లోనూ, ఉన్నత పదవుల్లోనూ అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభావవంతమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర రాజకీయాల్లో కాపు సామాజిక వర్గం మరింత చైతన్యంతో, ఐక్యతతో ముందుకు రావాలని సోము వీర్రాజు పిలుపునిచ్చారు.

# ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి

○ బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారి దిలీప్



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 ఒక చీకటి రోజుగా నిలిచిపోయిందని బీజేపీ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి కిలారి దిలీప్ పేర్కొన్నారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం దేశంపై ఎమర్జెన్సీని రుద్ది ప్రజాస్వామ్య విలువలను కాలరాశారని విమర్శించారు. అలహాబాద్ హైకోర్టు తీర్పుతో తన పదవి ప్రమాదంలో పడుతుందనే భయంతోనే ఎమర్జెన్సీ విధించారని, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరించి ప్రజల స్వేచ్ఛను అణిచివేసిన కాలంగా అది చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు.

ఎమర్జెన్సీ సమయంలో జయప్రకాశ్ నారాయణ్ సహా అనేక మంది జాతీయ నాయకులు, ప్రజాస్వామ్య పరిరక్షకులను జైళ్లలో నిర్బంధించారని దిలీప్ గుర్తు చేశారు. వేలాది మంది రాజకీయ కార్యకర్తలు అక్రమ అరెస్టులకు గురయ్యారని, ప్రజాస్వామ్య స్వరాలను బలవంతంగా మూయించే ప్రయత్నం జరిగిందని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛపై తీవ్ర ఆంక్షలు విధించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించకుండా సెన్సార్ విధానాలను అమలు చేశారని తెలిపారు. మీడియా గొంతును నొక్కివేసి ప్రజలకు నిజాలు తెలియకుండా చేయడం ఎమర్జెన్సీ కాలంలోని అత్యంత దురదృష్టకర పరిణామమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎలా దెబ్బతిన్నాయో ఎమర్జెన్సీ ఒక ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని కిలారి దిలీప్ విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలు ఎప్పటికీ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ వంటి ఘటనలు మళ్లీ దేశంలో పునరావృతం కాకుండా చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకుని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో అక్రమ నిర్మాణం కూల్చివేత



**గుంటూరు రూరల్ (చౌడవరం) (జర్నలిస్ట్ ఫైల్)** :గుంటూరు రూరల్ మండలం, చౌడవరం ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీ సమీపానున్న జర్నలిస్టు కాలనీలో అక్రమ నిర్మాణాన్ని గురువారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.

స్థానిక భానుప్రసాద్ హాస్టల్ కి చెందిన సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాన్ని జర్నలిస్ట కాలనీ కమ్యూనిటీ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేసినట్లు మున్సిపల్ అధికారులకు వారం కిందట ఫిర్యాదు అందింది. దీంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే స్పందించి నిర్మాణం పనులు ఆపమని ఆదేశించారు.

హాస్టల్ స్థలం డాకుమెంట్స్ ను తీసుకొని మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులను కలవమని చెప్పారు. అయితే, హాస్టల్ యాజమాన్యం మాత్రం అధికారుల ఆదేశాలను తోసిపుచ్చి జర్నలిస్ట్ ల కమ్యూనిటీ స్థలాన్ని ఆక్రమించి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం చేశారు. ఈ వ్యవహారం పై జర్నలిస్ట్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మరోమారు అధికారులు దృష్టికి తీసుకెళ్ళడంతో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రాంబాబు రంగంలోకి దిగారు.

బిల్డింగ్ ఇనెస్పెక్టర్ శివకృష్ణ, చౌడవరం సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ జీవన్ కుమార్ సమక్షంలో గురువారం మధ్యాహ్నం ఆక్రమణల నిర్మూలన దళం తో జేసీబీ పెట్టి సెప్టిక్ ట్యాంక్ ను కూల్చి వేశారు. మున్సిపల్ అధికారుల స్పందనకు జర్నలిస్ట్ ల కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయండి



○ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించండి

○ మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి(జర్నలిస్ట్ ఫైల్)** : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుత జాబితాతో పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులకు సూచించారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నాలుగు మండలాల క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు, బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఓటరును గుర్తించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 86 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తైందని పేర్కొన్న మంత్రి, తొలి దశ అనంతరం రెండో దశలో ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓట్ల చేరికలు, మార్పులు, సవరణలు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరుగా నమోదు కావడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించడం రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత అని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామ స్థాయిలో వివరించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాలుగు మండలాల యూనిట్ ఇన్‌చార్జీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.



# ధర్మవరాన్ని సస్యశ్యామల, శాంతియుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

○ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం (జర్నలిస్ట్ ఫైల్)**: రాబోయే రోజుల్లో ధర్మవరం ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా చేసి, సస్యశ్యామలంగా, కక్షలు--కార్పణ్యాలు లేని శాంతియుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని వైద్యారోగ్య శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు వై. సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గురువారం ధర్మవరంలో నిర్వహించిన "కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల ప్రగతి -- ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం 2 ఏళ్ల అభివృద్ధి నివేదిక సభ"లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామని మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం ఇప్పటికే అమలు చేశామని, మిగిలిన హామీలను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లి చేసిన పనులను వివరించడం, భవిష్యత్ కార్యాచరణను తెలియజేసి వారి ఆశీర్వాదం కోరడం ఎన్డీఏ ప్రభుత్వాల రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు.

ధర్మవరం నియోజకవర్గంలో రూ. 1,692 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అమృత్ 2.0 పథకం కింద రూ. 36.21 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పనులు, ఆయుర్వేద మెడికల్ కళాశాల ఏర్పాటు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ, హెచ్ఎన్ఎస్ఎస్-హెచ్ఎల్‌సీ అనుసంధానం ద్వారా సాగునీటి ప్రణాళిక, వైద్య సేవల విస్తరణ వంటి పలు కీలక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూటమి కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలని, ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వెల్లడించిందని తెలిపారు.

రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా సామాజిక పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాలను అమలు చేశామని మంత్రి వివరించారు. అలాగే ఏడు లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం, మత్స్యకార భరోసా, డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమాలు, వేల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# సర్ సందేహాల నివృత్తికి 27, 28న ప్రత్యేక క్యాంపెయిన్ డేస్

○ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్ మయూర్ అశోక్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నెల 27, 28 తేదీల్లో ప్రత్యేక డిజిటలైజేషన్ శిబిరాలు నిర్వహించనున్నట్లు నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) కె. మయూర్ అశోక్ తెలిపారు. బీఎల్వోలు ఇంటింటికీ సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

గురువారం విడుదల చేసిన ప్రకటనలో కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 2025 ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాలను 2002 ఎన్నికల జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ సంతృప్తికరంగా సాగుతున్నప్పటికీ, డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో శనివారం, ఆదివారం ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రెండు రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో బీఎల్వోలు అందుబాటులో ఉండి ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తారని చెప్పారు.

ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ సందర్భంగా బీఎల్వోలు నిర్దేశిత సమయాల్లో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించేలా సూపర్వైజరీ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు, మార్పులు చేయించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తప్పుల్లేని ఓటరు జాబితా తయారీలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

గురువారం నాటికి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మొత్తం 2,52,062 మంది ఓటర్లలో 2,39,246 మందికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇది 94.92 శాతం పంపిణీ పూర్తయినట్లేనని చెప్పారు. అందులో ఇప్పటివరకు 9,342 ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 2,78,555 మంది ఓటర్లకు గాను 2,70,605 ఫారాలను పంపిణీ చేసి 97.15 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. వీటిలో 8,620 ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని వివరించారు.

# ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంపై చీకటి అధ్యాయం

○ బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)**: భారత ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25 అర్ధరాత్రి విధించిన ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయిందని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించి 51 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అధికారాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించారని విమర్శించారు. 1971 ఎన్నికలకు సంబంధించిన కేసులో అలహాబాద్ హైకోర్టు ఆమె ఎన్నికను చెల్లదని ప్రకటించిన అనంతరం ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ఎమర్జెన్సీ విధించారని ఆరోపించారు.

ఎమర్జెన్సీ ప్రకటించిన వెంటనే దేశవ్యాప్తంగా వేలాది మంది రాజకీయ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైళ్లలో నిర్బంధించారని ఆయన గుర్తు చేశారు. జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్‌కృష్ణ అద్వానీ, చంద్రశేఖర్ తదితర జాతీయ నాయకులు 21 నెలల పాటు జైళ్లలో గడపాల్సి వచ్చిందన్నారు. ఆ కాలంలో పత్రికా స్వేచ్ఛను పూర్తిగా అణచివేయడంతో పాటు పౌర హక్కులను హరించారని, న్యాయ వ్యవస్థపై కూడా ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు ఎమర్జెన్సీ కాలం ప్రతీకగా నిలిచిందని అన్నారు.

సంజయ్ గాంధీ ప్రభావంతో బలవంతపు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని శ్రీనివాస్ రాజు విమర్శించారు. వ్యక్తిగత స్వేచ్ఛలను కాలరాసిన అనేక ఘటనలు ఎమర్జెన్సీ కాలంలో చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. నేటి యువతకు ఆ కాలం గురించి పూర్తి అవగాహన లేకపోవచ్చని, ప్రజాస్వామ్యం విలువను అర్థం చేసుకోవడానికి ఎమర్జెన్సీ చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ చరిత్రలో జరిగిన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వజ్రాల రామలింగాచారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్)** : పట్టణంలోని ప్రముఖ గాంధేయవాది, మహాత్మాగాంధీ సేవా సమితి ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గురువారం ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు.

మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో జీవితాంతం సామాజిక సేవలో నిమగ్నమైన రామలింగాచారి సేవలను ఈ సందర్భంగా ఆలపాటి స్మరించుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం రామలింగాచారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహమ్మద్ కుద్దూస్, జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొని వజ్రాల రామలింగాచారికి నివాళులర్పించారు.

# విద్యాశాఖలో వెంటనే ప్రమోషన్లు చేపట్టాలి : ఆప్టా

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : పాఠశాల విద్యాశాఖలో అర్హులైన ఉపాధ్యాయులందరికీ అడహాక్ ప్రాతిపదికన తక్షణమే పదోన్నతులు కల్పించాలని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.జి. మెహది డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఇతర అన్ని శాఖల్లో ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, విద్యాశాఖలో మాత్రం జిల్లా విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపుల అంశాన్ని కారణంగా చూపుతూ ఈ ఏడాది ప్రమోషన్లు నిలిపివేయడం వేలాది మంది ఉపాధ్యాయులను నిరాశకు గురిచేస్తోందని పేర్కొన్నారు.

ప్రతి సంవత్సరం బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించాల్సిన నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు నష్టపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా పదోన్నతులకు అర్హత సాధించిన వారు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ఇటీవల జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు ఉపాధ్యాయులకు కూడా ప్రమోషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం పోస్టుల ఫ్రీజింగ్ గడువును జూలై 5, 2026 వరకు పొడిగించిన నేపథ్యంలో ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు మంజూరు చేయాలని ఆప్టా నాయకులు కోరారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో విద్యాశాఖ ఉద్యోగుల న్యాయమైన హక్కులను నిరవధికంగా వాయిదా వేయడం సరికాదని పేర్కొంటూ, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# 2003 డీఎస్సీ అభ్యర్థులకు ఓపీఎస్ అమలు హర్షణీయం

○ సామల సింహాచలం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : 2003 డీఎస్సీలో ఎంపికై 2004 సెప్టెంబర్ తర్వాత విధుల్లో చేరిన దాదాపు 11 వేల మంది ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని ఎంఈఓ-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 2003 డీఎస్సీలో ఎంపికైనప్పటికీ అనివార్య కారణాల వల్ల ఆలస్యంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) వర్తింపజేయడం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వీరికి ఓపీఎస్ అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, సీపీఎస్ సంఘాలు గత రెండు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో 2003 డీఎస్సీ అభ్యర్థులకు ఓపీఎస్ అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని సామల సింహాచలం అన్నారు. దాదాపు 11 వేల మంది ఉపాధ్యాయుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల పని సర్దుబాట్లపై పునరాలోచన చేయాలి

○ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్)** : రాష్ట్రపతి ఉత్తర్వులు--2025 అమలు నేపథ్యంలో ప్రభుత్వం జిల్లా, జోన్, మల్టీ జోన్ స్థాయిల్లో ఉద్యోగుల కేడర్ కేటాయింపు ప్రక్రియ చేపడుతున్న సమయంలో ఉపాధ్యాయుల పని సర్దుబాట్లను సమాంతరంగా నిర్వహించడం పట్ల నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న జిల్లా, డివిజన్ పరిమితులను ఆధారంగా చేసుకుని చేపడుతున్న సర్దుబాట్లు భవిష్యత్తులో పునరావృత స్థానచలనాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు--2025 ప్రకారం కేడర్ కేటాయింపులు పూర్తైన తర్వాత జిల్లా వారీగా ఉపాధ్యాయుల మిగులు, కొరత పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ముందస్తు సర్దుబాట్లు ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలిగించవచ్చని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల వ్యక్తిగత, కుటుంబ, వృత్తిపరమైన జీవితాలతో పాటు పాఠశాలల విద్యా ప్రణాళికలపై కూడా ఈ నిర్ణయం ప్రభావం చూపే అవకాశం ఉందని సంఘం తెలిపింది. అందువల్ల ముందుగా ఉద్యోగుల కేడర్ కేటాయింపులను పూర్తి చేసి, అనంతరం తుది అవసరాల ఆధారంగా సమగ్ర పని సర్దుబాట్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరింది. విద్యార్థుల విద్యా ప్రయోజనాల దృష్ట్యా తక్షణ సర్దుబాట్లు అవసరమైతే వాటిని మండల లేదా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయికే పరిమితం చేయాలని సూచించింది. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల ప్రయోజనాలు, పరిపాలనా సమర్థతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467